

పెద్దకథ

# వారధి

— అయ్యగారి వెంకట సత్యవతి

అది మధ్యాహ్న సమయం. సూర్యభగవానుడు తన తీక్ష్ణతని లోకంలో కురిపిస్తున్న వేళ. అత్యవసర పనిమీద వెళ్ళవలసినవాళ్ళు తప్పితే యించుమించుగా ఆ రోడ్డంతా నిర్మానుష్యంగానే వుంది. వృత్తి ధర్మం నిర్వర్తించే పోస్ట్‌మాన్ మాత్రం ఎక్కే గుమ్మం దిగే గుమ్మంగా వుత్తరాలని బట్వాడా చేస్తున్నాడు. అప్పుడే కునుకుపట్టబోతున్న శ్రీహరికి తలుపు శబ్దానికి వులికిపాటుతో మెలకువ వచ్చి మనస్సులో తిట్టుకుంటూ విసురుగా తలుపు తీశాడు. ఎదురుగా పోస్ట్‌మాన్ తన చేతికొక కవరునందించి బొత్తిలోని వుత్తరాలని వరుస క్రమంలో పేర్చుకొని వేళ్ళ మధ్యన కొన్నింటిని యిరికించి వెనుతిరిగాడు. ఇంకా యేమైనా తనకి వెదకి యిస్తున్నాడేమోనని ఆశగా చూస్తున్న శ్రీహరికి నిరాశ కలగడంతో వచ్చిన కవరుని సాలోచనగా చూసుకుంటూ తలుపు వేసి ఈజీచైర్లో కూర్చుని కవరు కేసే దీక్షగా చూస్తూండిపోయాడు. ఆ వచ్చిన వుత్తరం యెక్కడ్నించో విప్పకుండానే తెలిసిపోవడంతో అతని భ్రుకుటి ముడిపడింది. 'విప్పేదామా....వద్దా' అని రెండు క్షణాలు ఆలోచించి మానవ సహజమగు కుతూహలం మరి నిలవ నీయక 'ఏం రాసిందో చూద్దాం. సమయానికి సరోజ, అమ్మ, పిన్నివాళ్ళింట్లో మధ్యాహ్నం జరిగే 'చిమిలి' పేరంటానికి పదకొండు గంటలకే వెళ్ళి పోవడం మంచిదయింది. లేకుంటే తన ప్రాణాలు తోడేసివుందురు. ఇష్ట ముంటే చెప్పవచ్చు. లేదంటే చింపిముక్కలు చేసి మురికాల్వలో గిరవాటె య్యొచ్చు. అని నిర్ధారించుకుని గబగబా కవరు చింపి లోపలి కాగితాల్ని బయటకు లాగేడు.

శ్రీహరి అన్నయ్యకి! మద్రాసు, 8-2-84

శ్రీలత నమస్కరిస్తూ వ్రాయునది నేను, చి॥ ఉమ, ఉ॥ రమ క్షేమంగా వున్నాము. గా॥ అమ్మ, వదిన కులాసాగా వున్నట్లు తలుస్తాను.

గుజరాత్ రాష్ట్ర రాజధాని....

•గాంధీనగర్

ఏడాది క్రితం నేనొక కార్డు రాశాను. దాని కెటువంటి రెస్పాన్స్ అందుకో లేకపోయానంటే నీకు....ఐమీన్ మీకందరికీ నామీదెంత ఆగ్రహం వుందో విశదమౌతూనే వుంది. మీకు దూరమయినందుకు కారకుడయిన పార్థసారథికి నేను విడాకులిచ్చేసినందుకు యెంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తావనీ, ఈ విధంగా తిరిగి నా వునికిని భరించగలుగుతారేమోనని కొండంత ఆశతో ఎదురు చూశాను. అన్నయ్యా నీకు చెప్పవలసినదాన్ని కాకున్నా నా ఆవేదనని వ్యక్తపరుస్తున్నందుకు మన్నించు. మనిషి సంఘజీవి. తన కష్టసుఖాలు పంచుకునేందుకో మనిషి వున్నాడని తలంపువుంటే యెన్ని ఒడిదుడుకులెదురైనా తట్టుకోగల ఆత్మస్థయిర్యాన్ని కలిగివుంటాడు. ఇక్కడ ఆడ – మగ అనే భేదం లేదు. నా ఏడుపేదో నన్నేడవమన్నావు గనుక సారథితో యెందుకు విడిపోవలసివచ్చిందో వివరించడం కంఠశోషే అవుతుంది. 'నేను ఆనాడే చిలక్కి చెప్పినట్లు చెప్పాను. యౌవనోద్రేకంతో ప్రేమంటూ కళ్ళు మూసుకుపోయి వాడి వెంట పడింది. తగిన శాస్తి జరిగింద'ని బహుశ సంతోషించి వుంటావు. వదిన, అమ్మలని నా పేరుని ఉచ్చరించేందుక్కూడా వీలులేదని శాసించి వుంటావు! 'ఇద్దరాడపిల్లలని పెట్టుకుని యీ లోకంలో ఒంటరి ఆడది యే విధంగా నెగ్గుకురాగలదో అదీ చూస్తాను' అని అవహేళన చేసినట్లు తెలిసింది. నీవెన్ని అనినా పడేందుకు సంసిద్ధురాలిని. నాకేం బాధలేదు నన్ను నిష్ఠూరాలతో దెప్పుతున్నావని. ఇదంతా నా స్వయంకృతాపరాధమని నేనెప్పుడో గుండె దిటవుపరచుకున్నాను. ఏనాడయితే నీ యింటినుండి కాలు బయటపెట్టేనో ఆనాడే మొండి ధైర్యాన్ని అలవర్చుకున్నాను. సరే ఇదంతా నీకు బోర్. నేను వ్రాయబోయే అసలు విషయం నీకు మరొక షాక్. నాకొక తోడు కావాలి. నా పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకు తండ్రి రూపంలో మగదిక్కు కావాలి. అందుకే అందుకే నేనిక్కడ డాక్టర్ కృష్ణమోహన్‌ని రిజిష్టర్ మారేజ్ చేసుకున్నాను. అతని భార్య యేడాది క్రితం బ్లడ్ కాన్సర్‌తో యీ లోకాన్ని వదిలిపోయింది. అతని పిల్లలకి తల్లి కావాలి. అతనికొక ఆడదిక్కు కావాలి. మా యిద్దరి జీవితం ఒక్కటే. అతనికి ముగ్గురు సంతానం. పెద్ద పిల్ల పద్దెనిమిది సంవత్సరాల వయస్సులోగల యౌవనవంతురాలు. ఆమె ద్వారానే మేము దంపతులమయ్యామంటే ఆశ్చర్యపోతావు. మిగిలిన యిద్దరూ మగపిల్లలు. అప్పుడే 'ఆంటీ' అనడం మానేసి 'మమ్మీ' అని పిలుస్తున్నారు ముగ్గురూ. అంటే నాకిప్పుడు ముగ్గురు ఆడపిల్లలు....యిద్దరు మగపిల్లలు. మా యిద్దరి సంపాదనా పూపిరిసలపనంత వుంది. నీ మాటని శిరసావహిస్తూ నీవిచ్చిన ఆస్తిలో ఒక్క పైసా కూడా సారథి చేతికి చిక్కనివ్వలేదు. అతనికి నేనంటే ప్రథమ కోప కారణం అదే. ఆ తరువాతే చిలవలు పలవలు. నీ అంచనా కరెక్ట్. అతను డబ్బు మనిషి. మీ ఆస్తిని ఉమ, రమల పేరు మీద బాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేసేశాను. మీ ఆదరాభిమానాలు కరువయిననాడు ఆ డబ్బుని వినియోగించుకోవడం కూడా అధర్మమనిపించింది. తాతగారి ఆస్తి మనవలకి చెందడం న్యాయమేకదా! నా క్రొత్త జీవితాన్ని చూడాలనిపిస్తే మా యింటికి పై శనివారం సాయంత్రం ఆరుగంటలకి అంటే కనీసం ఐదు రోజుల వ్యవధి వుంటుంది కనుక రావలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఆ రోజు సింపుల్‌గా పార్టీ యివ్వబోతున్నాం కొలీగ్స్‌కి. మీ ఆశీర్వాదం నాకు లభిస్తుందని ఆశిస్తున్నాను. కాదంటే మీ తిట్లే దీవెనలుగా భావిస్తూ—

నీ చెల్లెలు

శ్రీలత

ఉత్తరం మడచి దీర్ఘంగా నిట్టూర్చేడు శ్రీహరి. వుద్రృతంగా కట్టలు త్రెంచుకుని పరవళ్ళు తొక్కిన ఆవేశాన్నదిమి పెట్టుకున్నాడు. అతికష్టంమీద కొద్దిసేపటికి వుద్రృతం తగ్గి దానిస్థానే ప్రశాంతత చిక్క ఆలోచన వలయాలు సుడులు తిరగడంతో అందులో చిక్కుకుపోయేడు శ్రీహరి.

*

వెంకట్రావుగారికి యిద్దరే సంతానం అనేకంటే అప్పట్లోనే ఆయన భార్యకి కూడా తెలియనీకుండా కుటుంబనియంత్రణని అమలుపెట్టేశాడని చెప్పడం సబబు. ఈ సంగతి తెలియని అతని తల్లిదండ్రులు "ఇంకొక్క అబ్బాయ్ పుడితే ఎంత బాగుండు్ను ఒక కన్ను కన్నేనా అన్నట్లు ఒక కొడుకూ కొడుకేనా? కష్టసుఖాలు పంచుకునేందుకు వాడికంటూ తోడు, సహోదరుడుంటే మంచిదికదా! ఆడపిల్ల వుండీ లేనట్టే ఏదో బొమ్మని సింగారించి అలంకరించినట్లు ముస్తాబుచేసి మురిసిపోవడంవరకే కదా! ఆడపిల్ల, ఎంత చదువులు చదివినా ఒక అయ్య చేతికి పోవలసిన పరాయిపిల్లే" అనే తమ అభిప్రాయాలని మాటల రూపంలో సందర్భానుసారంగా వెల్లడిస్తూంటే గుబురు మీసాల చాటున నవ్వుదాచుకునేవారు తప్ప సంగతి బయటపెట్టని గుట్టు మనిషి. విని విని విసుగెత్తిపోయిన ఆయన మరి వుండబట్టనేరక "ఊరుకోండర్రా! అసలు పిల్లలే లేనట్టు యేమిటీ నస యెప్పుడూను! భగవంతుడు అచ్చట ముచ్చటా తీర్చుకుందుకు, కన్యాదానఫలం దక్కించేందుకు ఒక ఆడనలుసునీ, తలకొరివి పెట్టి పుణ్యలోకానికి సాగనంపేందుకో మగపిల్లవాడ్ని ప్రసాదించినందుకు సంతోషించక మరో పిల్లవాడు లేడో...

అనే దిగులేమిటి అర్థం లేకుండా ఒకవేళ ఆ మూడో మెంబరు ఆడపిల్లే అయితే ఏంచేసి వుండేవారు?" అని విసుక్కున్నారు. తండ్రి సుబ్బరామయ్యగారు—'అదీ నిజమేలే ఒక్క కొడుకే తనకి పుట్టినందుకు తనేం చేయగలిగేడు? తనకంటె 'వెంకట్' నయమేకదా!' అని మనస్సులో సరిపెట్టుకున్నారు. అయితే తల్లి సుందరమ్మ భర్తమాదిరి తృప్తి పడలేకపోయారు. కొడుకు మాటలు రుచించలేదామెకు.

"ఏం విడ్డూరంగా మాట్లాడుతావురా వెంకట్! ఆడపిల్లయితే మాత్రమేం? కష్టసుఖాలు వెళ్ళబోసుకుందుకి మరోపిల్లవుంటే శ్రీలతకి మంచే కదా! అన్నగారితో మనస్సు విప్పి అన్ని కష్టాలు వెళ్ళబోసుకోనేరదుకదా! ఆ వచ్చే వదినమ్మ యెలాంటిదో....కలిసిపోయే రకమో, మూతి ముడుచుకునేదో! ఇంతకీ మనకు లేదా....పోదా! కాలు మీద కాలేసుకుని దర్జాగా కూర్చున్న మూడు తరాలవరకు తరగని ఆస్తి వుందాయె" అంది నిష్ఠూరంగా. తల్లి మాటలు వినేసరికి వెంకట్రావుగారికి నిజంగా దడ పట్టుకుంది. అదీ నిజమేనేమో తను తొందరపడి తప్పు చేయలేదు కదా! కొంపదీసి వాళ్ళెవరైనా తను ఆపరేషన్ చేయించుకున్నట్టు పసిగట్టేశారా....ఏం?" అనుకుని క్షణంపాటు కలవరపాటు చెందేరు. వెంటనే తమాయించుకుని నిబ్బరంగా,

అంతరిక్షయానం చేసిన తొలి వనిత....

''అమ్మా! మనకి ఆర్థిక యిబ్బందులు లేనినాడు పిల్లలకి కష్టాలు, చీకుచింత కలగవలసిన పనేలేదు. ఇంక సుఖాలంటావా అది పంచుకునేందుకు రోడ్డున పోతున్న ప్రతివాడూ తయారవుతాడు గనుక స్వంత అన్నా చెల్లెళ్ళకి విషయంలో బెంగే లేదు. నా పిల్లలకేదో పుట్టెడు దుఃఖం భవిష్యత్‌లో కాచుకుని వున్నట్టు యేమిటమ్మా నీ చాదస్తం. ఇంతకీ నాకు మాత్రం పిల్లలు చేదా! ఆ భగవంతుడి కృప యింతేనని తృప్తిపడాలి. ఇదీలేక అలమటించేవాళ్ళకన్న మనం అదృష్టవంతులం కాదూ!'' ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ అన్నాడు.

''అలాగన్నావు బాగుంది. మా బాధ అంతేకదా! ఏదో ఆడవాళ్ళం కనుక బయటకి తేలిపోతాం. కష్టాలంటే నీ దృష్టిలో ఆర్థికపరమైనటువంటిదే అనుకుంటున్నావా వెర్రి తండ్రి! ఆడపిల్లలకి తోటి పిల్లలతో చెప్పకోతగ్గ సాధకబాధకాలుంటాయి. వదినగారు కలిసిపోయే తత్త్వంగల మనిషయితే గొడవేలేదు. సరేగానీ యింకెప్పుడూ వితండవాదం పెంచి నన్ను ఆర్టే వాగించకు'' అని చరచరా లోపలికి వెళ్ళిపోయింది. సుబ్బరామయ్యగారు నవ్వుకున్నారు కొడుకు బేలముఖం చూసి. భార్య చదువుకోలేదన్న మాటే గానీ ఆమెకున్న దూరదృష్టి, విషయ పరిజ్ఞానం ఆయన్ని ముగ్ధుడ్ని చేస్తూంటాయి. 'ఇదే కనుక చదువులు వెలగబెట్టిందంటే రాజ్యాలు యేలేసి వుండును అని నవ్వుకుంటారు. వెంకట్రావుగారి భార్య సుబ్బలక్ష్మి మౌనంగా అత్తగారి అభిప్రాయాలు, భర్త వాదన వింటూండి పోయింది. ఆయన చెప్పినట్టు పిల్లలకోసం పరితపించి పోయేవారికంటే తాము వెయ్యిరెట్లు నయం. శ్రీహరి .... శ్రీలత తమ రెండు కళ్ళూ కావూ! అని సంతృప్తిగా వూపిరి పీల్చుకుంది.

కాలం పరుగులు పెడుతోంది. దాన్ని అందుకోలేని మానవుడు వృధా ప్రయాస పడుతూ ఆయాసంతో మధ్యలో నిలచిపోతున్నాడు. ఎందర్నో దాటుకుంటూ కాలమలా సాగిపోతూనే వుంది. ఈ మధ్యకాలంలో సుబ్బరామయ్యగారు పరమపదించేరు. మామగారు లేని లోటు తెలియ రానీకుండా వుండేందుకని పిల్లల బాధ్యతనంతా అత్తగారి మీదకి వదిలేసి ఆవిడకి క్షణం వూపిరి విడిచేందుకూ్కడా సమయం లేనట్టి అవకాశాన్ని కల్పించి తను వంటింటి కుందేలయిపోయింది సుబ్బలక్ష్మి. శ్రీహరి.... శ్రీలతలకి నానమ్మ మీద చెప్పలేనంత మమకారం. గౌరవం. ఆవిడ యేం చెప్పినా ఆలోచించే రీతిలో వుండే చక్కని సూచనలు, సలహాలు అవడం మూలంగా ఆచరించేందుకు సుముఖులుగానే వుంటారు.

శ్రీలత పి. యు. సి. ఫస్ట్‌క్లాసులో పాసయింది. అప్పటికే సుందరమ్మ నడుం ఒంగిపోయింది. ''ఒరేయ్ వెంకట్! ఈ కళ్ళతో నా మనమల కళ్యాణం చూడకుండానే యీ కాస్త ప్రాణం గుటుక్కుమంటుందేమోరా! ఆడపిల్లనింకా చదివించకపోతేనేం యీ చదివినది చాలించి పెళ్ళి చేసేయరా నాయనా! పెళ్ళికూతురు ముస్తాబులో మహాలక్ష్మిలా వెలిగిపోయే నా చిట్టి తల్లిని చూడాలనివుందిరా'' అని తహతహలాడిపోతున్న తల్లివంక జాలిగా చూసి వూరుకుండిపోయేరు వెంకట్రావుగారు. ఆయనకి తెలుసు, శ్రీలతకి యిప్పట్లో పెళ్ళి ధ్యాస లేదనీ పెద్ద చదువులు చదవాలన్న ఆకాంక్షతో వుందని, సరస్వతీదేవి కటాక్షించిన ఆమెని నిరుత్సాహపరచడం అన్యాయమనిపించింది ఆయనకి. అప్పుడే అటుగా వచ్చిన శ్రీహరికి నానమ్మ మాటలు నవ్వు తెప్పించాయి. 'ఈ పెద్దవాళ్ళకి పెళ్ళి తప్పించి మరో పదమే నోట్లో ఆడదు' అనుకుంటూ–''నానమ్మా! శ్రీలతని మొన్న కాలేజీ ఫంక్షన్‌లో ఆంధ్రా పెళ్ళికూతురు వేషంలో చూశావుకదే! 'ఈ రెండు కళ్ళూ చాల్లేదు నా జన్మ ధన్యమయిపోయింది. ఒరేయ్ వెంకట్! నా చిట్టి తల్లి లక్ష్మీదేవిరా!' అన్నావు కదే! ఇంకా నీ కోరిక తీరలేదూ'' అన్నాడు హాస్యంగా.

సుందరమ్మగారికి మనవడి మీద కోపం తన్నుకొచ్చింది. ''చాల్లే భడవా! అది వేషం, నేనడుగుతున్నది వాస్తవం. అదీ యిదీ ఒకటే యెలాగవుతుందిరా పిచ్చి సన్నాసీ'' అంది రోషంగా. శ్రీహరికి నానమ్మని యింకా వుడికించాలని బుద్ధి పుట్టింది. ''ఏమిటో నీ మాటలు నాకర్థమయి చావడంలేదు. ఇదంతా ఆ లీలా సూత్రధారుడి నాటకం అంటావు. అందులో మనమంతా పాత్రధారులమంటూ వేదాంతం బోధిస్తావు. మరి యిదంతా వేషాలే అయితే మళ్ళీ అందులో మరోవేషం నా బుర్రకేమి అంతు' బట్టడం లేదు నానమ్మా!'' అన్నాడు అమాయకంగా. తనని ఆటలు పట్టిస్తున్నాడని తెలిసిపోయిన తరువాత మరి మాటలు పెంచనీయక 'ఎందుకంటే నీ బుర్రలో సరుకు లేదు కనుక. ఇంకా వాదన కట్టిపెట్టి నోర్మూసుకో' అంది చిరునవ్వుతో. ఇంత జరుగుతున్నా కొడుకు, కోడలు ఏమీ మాట్లాడక పోవడం అరికాలిమంట నెత్తికెక్కినట్లయింది ఆవిడకి. ''ఏమిరా మాట్లాడవు? మీ మొగుడు పెళ్ళాలకి కూతురు పెళ్ళి చేసే వుద్దేశం వుందా. అసలు వయస్సు రాగానే చేసివుంటే యీపాటికి మునిమనవరాలిని యెత్తుకుని వుందును. ఏమే సుబ్బులూ! వాడంటే మగాడు చదువులంటూ గంగవెర్రిలెత్తిపోతున్నాడు. మూగ ముషాణంలా తలకాయ వూపకపోతే పెళ్ళి చేసెయ్యమని పోరుపెట్టవద్దుటే'' అని మొండి వైఖరిని కనబరచే కొడుకునేమి చేయలేక కోడలి మీద విరుచుకుపడింది సుందరమ్మ.

''నాదేం వుందత్తయ్యా! మీరు చెప్తూనే వున్నారుగా! మీకు విననిది నా మాట వింటారాయేం ఆ తండ్రీ కూతుళ్ళు. పిల్ల పెళ్ళి చేసేస్తే బాగానే వుంటుందని నాకూ వుంది'' అంది మెల్లగా. సుబ్బలక్ష్మికి అత్తగారి కోరిక తీర్చడం భావ్యంగా తోచింది. అయితే ఆవిడ ఆరాటం ముందు తండ్రీ కూతుళ్ళ పట్టుదలదే పైచేయి అని గ్రహించిన సుబ్బలక్ష్మి అనవసరంగా వెలితిపడటం తప్ప ఫలితం శూన్యమనుకుంది. ఇదంతా ఓ కంట గమనిస్తున్న శ్రీలత చిన్నగా నిట్టూర్చింది.

ఆడపిల్లకి పెళ్ళి పిల్లలు తప్ప మరో ప్రపంచమే లేదు వీరి దృష్టిలో. భర్తకి యెల్లవేళలా నీడలావుంటూ అతని అవసరాలు అడక్కుండానే గుర్తించి తీరుస్తూ, పిల్లల్ని కని ఒక యంత్రంలా పనిచేసుకుంటూ యిల్లు అనే పరిధిపతిక్రమించకుండా 'బుద్ధిమంతురాలు, ఉత్తమ గృహిణి' బిరుదులను సంపాదించి పెట్టడమే వీరి ముఖ్యోద్దేశం. అంతకుమించి అడుగు బయటకు వేసినా, పతిదేవుని సేవని కొద్దిగా కుదించినా అక్కడితో ఆమెనొక వింత జంతువులా చూడటం, బుగ్గలు నొక్కుకోవడం చేస్తారు అమ్మ, నానమ్మలు. ఎక్కడుందీ లోపం? ఎందుకీ వ్యత్యాసం. దీన్ని ప్రతిఘటించాలనీ, ఆడజన్మ బానిస జన్మ కాదని చాటిచెప్పాలనీ, పురుషుడు,

కర్నాటక జనాభా.... 3,71,35,714

స్త్రీ పరస్పర అవగాహనతో సామరస్యంగా పనులు చేసుకుంటూ అన్యోన్యతగా వున్ననాడే భేదాభిప్రాయాలుండక యిల్లు స్వర్గసీమ అయిపోదా' అనీ రకరకాల ఆలోచనలతో, వుద్రేకంతో పెదవులు కంపిస్తున్న శ్రీలతని సుందరమ్మగారు విస్ఫారిత నేత్రాలతో చూస్తూండిపోయారు.

''శ్రీలతా! ఏమిటే నీలో నువ్వు గొణుక్కుంటున్నావు. పైకి చెప్పవే నీ వుద్దేశమేమిటో. ఈ నాయనమ్మకి నీ పెళ్ళి చూసే అదృష్టాన్ని నోచుకో నివ్వవుటే. మగరాయుడిలా యెంతకాలం చదువుతావే, పెళ్ళి - పెటాకులూ లేకుండా'' ఇంకేమనాలో తోచనట్టు ఆయాసంతో ఆగిపోయింది ఆవిడ. శ్రీలతది శాంతస్వభావమేమో తొందరపడకుండా, అవతలవారి మనస్సు నొప్పించకుండా తాను చెప్పదల్చుకున్నది చెబుతూ వారి నోటినుండి 'నీ యిష్టం అలాగే కానివ్వు తల్లి' అని అంగీకరింపజేసుకునేటట్లు నచ్చజెప్ప గల తెలివితేటలుగలది. కూతురి సంగతి పూర్తిగా ఆకళింపుచేసుకున్న వెంకట్రావుగారు చెప్పులేసుకుని చల్లగా బయటకి జారుకున్నారు. 'అన్నట్టు మెంతికూర పచ్చడికి ఆకు శుభ్రం చేసుకోవాలికదూ!' అని పైకే అనేసి వంటింటికేసి పెద్ద పెద్ద అంగలతో నిష్క్రమించింది సుబ్బలక్ష్మి. కోడలికేసి వురిమి చూస్తూ 'మాలోకం మనిషి వంటిల్లు తప్ప మరో గొడవేలేని పిచ్చి మొద్దు' అనుకుంది సుందరమ్మ. శ్రీలత చిరునవ్వుతో నానమ్మ దగ్గరి చేరి మంచం మీద కూర్చుంది. నానమ్మకి నచ్చజెప్పి శాంతింపచేయకపోతే రోజూ ఆవిడ సణుగుడు భరించలేం. దాని వెనక ఆవిడ ఆవేదన స్పష్ట పడుతూంటే, స్త్రీకిగానీ పురుషుడికిగానీ వివాహం ముఖ్యమైన ఘట్టమేననీ యిద్దరికీ అత్యవసరమైనదేననీ ఒప్పుకుంటూ యింకా ఆడపిల్లయినంత మాత్రాన చేతులు ముడుచుక్కూర్చోకుండా యేమిచేసి పదుగురిచేత మెప్పించి ఆత్మసంతృప్తి చెందవచ్చో వివరించాలనుకుంది.

''చూడు నానమ్మా! మొన్న పదిహేను రోజులక్రితం నీ స్నేహితురాలి మనవరాలు సమత హఠాత్తుగా యెందుకు చనిపోయిందంటావు? రాఘవరావుగారి కూతురు బిందుమాధవి ఆడుతూ పాడుతూ వున్న పిల్ల కట్టెలా యెందుకు బిగిసిపోయిందంటావు? చెప్పు నానమ్మా!'' అంది యెంతో ఆవేదనకి లోనవుతూ శ్రీలత మాటలు వింటూనే సుందరమ్మగారి కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

''ఎందుకంటే యేం చెప్పనే? ఆ పాపిష్ఠి దేముడికి చేతులెలా వచ్చేయో కనుగాయల్ని పుట్టుక్కున తెంపుకుపోయేందుకు. పండి రాలడానికి సిద్ధంగా వున్న నాలాటి వారి మీద కన్ను పడదు. ఆ సమత....వెర్రితల్లి బామ్మగారూ! అంటూ ఒకటే ఇదయిపోయేది నేను వాళ్ళింటికి వెళ్ళడంతోనే. కుందనపు బొమ్మలా వుండేది. ఆ మాయదారి పచ్చకామెర్లు వచ్చి పొట్టన పెట్టుకుందా పసిదాన్ని.''

శ్రీలతకి కూడా మనస్సు కలతబారినట్లయింది. 'ఎందుకి ప్రసక్తి యెత్తి నానమ్మని బాధపెట్టేనా!' అని క్షణం తల్లడిల్లిపోయింది. మరుక్షణం తన చదువు ముందుకు సాగాలంటే గ్రీన్ సిగ్నల్‌లాంటి నానమ్మ ఆమోద ముద్ర వుండాలి. ఆవిడని ఎదిరించి తన చదువేదో సాగించవచ్చు కానీ.... ఆవిడని కష్టపెట్టడం ఆ యింట యెవరి అభిమతమూ కాదు. విషయం వివరించి చెబితే మనస్ఫూర్తిగా ఆశీర్వదించే చల్లని దేవతే. తన చదువు పరిక్షేపిస్తున్న ఆవిడ ధోరణిని మార్చాలంటే యిదే తగిన సమయమని నిర్ధారించుకుని గుండె దిటవు పరుచుకుంది. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్న దానిలా నటిస్తూ ''మరి బిందుమాధవి సంగతి?'' అంది వినయంగా.

సుందరమ్మగారికింక దుఃఖమాపుకోగల శక్తి లేనట్టు బొటబొట కన్నీళ్ళు కార్చేస్తూ—''ఒసేయ్ శ్రీలతా! నీకివాళేదేం పాడుబుద్ధి పుట్టిందే? తీరికూర్చుని నన్ను ఏడిపిస్తావా? పరాయి అమ్మలగన్న పసివాళ్ళని తల్చుకుని నా మనస్సే ముక్కలయిపోతోందే....! వారినిగన్న ఆ నిర్భాగ్య తల్లుల మనసింకెంత ఆక్రోశిస్తోందో కదా! ఇందుకా నా ప్రక్కన చేరేవు. నీకి యక్ష ప్రశ్నలెందుకుని'' అంది కోపంగా.

''బాధపడకు నానమ్మా! నా యీ ఒక్క సందేహాన్ని తీర్చేవంటే మరి ప్రశ్నించి నిన్ను బాధపెట్టను. ఎందుకడుగుతున్నానో కూడా చెబుతాను మరి.'' పసిపిల్లని బుజ్జగిస్తున్నట్టు ఓదారుస్తూ ఆవిడ భుజాల మీద చేతులు వేసింది.

సుందరమ్మగారు ఆప్యాయంగా భుజం మీది మనవరాలి చేతిని తన చేతుల్లోకి తీసుకుని, ''ఆ పిల్లకి అదేమిరోగమోనే శ్రీలతా! అదేదో కడుపులో పోటుట. తగిన సమయానికి మందు పడలేదుట. ఇరవైనాలుగ్గంటలలో ఆ పిల్లని ఆ పెరవ కడుపునొప్పి పొట్టన పెట్టుకుంది'' అని, ''ఇప్పుడు చెప్పు. ఎందుకు అడిగినట్టు యిదంతా'' అంది ప్రశ్నార్థకంగా ముఖంపెట్టి.

''అదే చెప్పబోతున్నాను నానమ్మా! నీకు తెలుసున్న యీ రెండు రోగాలవల్ల యీ యిద్దరు పసిపిల్లలు నీ కళ్ళెదురుగా కళకళలాడుతూనే మట్టి పాలయ్యారు. ఎందుకో తెలుసా నానమ్మా! 'సరియైన టైంకి మందులు లేక' అని నీవు విన్నది ముమ్మాటికీ నిజం. తగిన డాక్టర్ అందుబాటులో లేక.

''అంటే డబ్బులు రాలిస్తేగానీ రోగిముఖం చూడని డాక్టర్ల సంఖ్య నానాటికీ పెరిగి మానవత్వం మంటగలిసిపోతున్నందువల్ల. ఆ యిద్దరూ తగినంత ఆస్తిపరులు కాని మధ్యతరగతి కుటుంబీకులు అయిన కారణంగా తమ రేటు వారినుండి లభించదన్న దుర్బుద్ధితో, పైశాచికత్వమావేశించి ప్రముఖ డాక్టరయి వుండీ 'మందులు నా దగ్గర లేవ'న్న సాకుతో మొండి చెయ్యి చూపించి పసిపిల్లల ప్రాణాలను బలిగొన్న రాక్షసుడు దేముడు కాదు నానమ్మా పాపిష్ఠివాడు. డబ్బు....డబ్బు పాపిష్టిది. తను సృష్టించిన డబ్బు కోసం యెందరో ప్రాణాలని, రక్తసంబంధాన్ని కూడ ఖాతరుచేయక నాశనం చేస్తున్నాడు మనిషి.

''డబ్బు దాహం మనిషికి తీరదు. మనిషి దాహం డబ్బుకి తీరదు. డబ్బు-మనిషి బలీయంగా పెనవైచుకున్ననాడు వారి ముందు - సహగర్భ వాసులుగానీ, కన్నవారుగానీ, కట్టుకున్నవారుగానీ, జన్మనిచ్చినవారుగానీ యెవ్వరూ దృష్టి కానరు. వాళ్ళే మాత్రం తమ దారికడ్డు తగిలినట్లనిపించినా పరలోకయాత్ర చేయించేందుకు కూడ వెనుదీయరు. ఇంక 'డబ్బుయావ' అనే రోగంతో పీడితుడైన డాక్టరు నిజమైన రోగిని లక్ష్యపెట్టకపోవడంలో ఆశ్చర్యమేముంది? అందుకనే నేను 'చిల్డ్రన్ స్పెషలిస్ట్'ని అవుతాను. అంటే పసిపిల్లలని రక్షించే డాక్టర్‌గా పేరు సంపాదించేందుకు నడుం కడతాను. వారిని మృత్యువు వాత పడకుండా నా శాయశక్తులా కాపాడతాను.

''ఏం నానమ్మా...ఇప్పుడు చెప్పు. నేను చదువుకుని డాక్టర్‌ని కావద్దా!

ఆర్యభట్టు ఎవరు?

నీ మనవరాలు యెందరో తల్లుల కళ్ళల్లో జ్యోతులను వెలిగిస్తూంటే నీకు సంతోషం కాదా! నీవు మురిసిపోయే యెందరో 'సమత'లు, మరెందరో 'బిందుమాధవి'లు బ్రతికి బట్టకట్టడం నీకభిమతం కాదా! చెప్పు నానమ్మా! కాదు కూడదంటే నీ యిష్టానుసారమే పెళ్ళి చేసుకుంటాను. నీవు కోరినట్లే మునిమనవలు రావడం యెంతసేపు? కానీ....వారికి కూడ 'సమత....బిందు మాధవిల గతే పట్టదన్న నమ్మకం ఏముంది? డబ్బు వెదజల్లినా డాక్టర్ దాహం తీరక యేవేవో సాకులు చెప్పరన్న నమ్మకమేముంది? చెప్పు నానమ్మా'' వుద్రేకంగా వూపేస్తున్న మనవరాలిని వెర్రిదానివలె గుడ్లప్పగించి చూస్తూండిపోయింది సుందరమ్మగారు.

తేరుకున్న మరుక్షణం ''శివ ...శివ! ఎంతెంత మాటలంటున్నావే! నేనేదో మునిమనవలకోసం కలవరిస్తున్నావనీ వాళ్ళకెంతటి దారుణజబ్బు లంటకడుతున్నావే. వూహలోనే భరించలేనే అమ్మా... ! ఒద్దు పగవాడి క్కూడా యీ బాధలు వద్దు. వెర్రిముండని నాకిన్ని విషయాలేమి తెలుస్తాయే తల్లీ! నేనేమన్నా చదువుకున్నానా పెట్టేనా! మీ నాన్నయినా 'ఇదీ సంగతం'టూ ఒక్క ముక్క అనుంటే నేనిలా నీకింక చదువొద్దని భీష్మించే దాన్నిటే. అలాగే చదువుకో తల్లీ! మంచి పెద్ద డాక్టరువయి చెప్పా పెట్ట కుండా ముంచుకు వచ్చే రోగాల వాతపడే చిన్నారి పాపలని కాపాడు. ఇంక నీ పెళ్ళంటావు ఈ కట్టె లేకపోవచ్చుగానీ నా యీ మనస్సు ఆ పై లోకా ల్లోంచి నిన్ను ఆశీర్వదిస్తూనేవుంటుంది. కాబట్టి పెళ్ళి మాత్రం మానకో కూడదు. ఈ ధ్యాసలో పడిపోయి నాకు మాటియ్యి'' అంటూ వణుకుతున్న నానమ్మని అమాంతం కౌగలించుకుని ముద్దుల వర్షం కురిపించేస్తూ.

''మా నానమ్మ మంచిది. జన్మజన్మలకు నువ్వే నా నానమ్మవి కావాలి. పెళ్ళి తప్పక చేసుకుంటాను నానమ్మా అది మానుకోబోవడం లేదు. ముందు డాక్టర్నయి నా ధ్యేయం నెరవేర్చుకోవాలంటే పెళ్ళి ప్రతి బంధకం కాకూడదుగా! నా పెళ్ళిని నీ చేతుల మీదుగానే చేస్తావు. సరేనా? అంటున్న శ్రీలత మాటలకి విషాదంగా నవ్వుకుంది సుందరమ్మ 'చూద్దాంలే నే బతికున్నమాట' అని లోలోన గొణుక్కుంది.

శ్రీలతకి మెడిసిన్‌లో సీటు రావడం, శ్రీహరి ఎమ్. బి. ఎ. పాస్ అయి పెద్ద పేరున్న ప్రయివేటు కంపెనీలో మార్కెటింగ్ మానేజరుగా వుద్యోగం రావడం యించుమించుగా ఒక్కసారిగా జరిగిపోయాయి. వెంక ట్రావుగారికి తనని తాను చూసుకుంటుంటే మహాగర్వంగా వుంది. తనని లక్ష్మి, సరస్వతులిద్దరూ కటాక్షించేరు అని పొంగిపోయిన ఆయనకి, ఆ దేవతల అనుగ్రహం తన బిడ్డల మీద కూడా అపారంగా వుండటం గ్రహించి మురిసిపోయేరు. సుబ్బలక్ష్మి యిదేమి పట్టించుకోనట్లు మనస్సుని జోకొట్ట ప్రయత్నించినా సంతోషపు వుత్తుంగ తరంగాలు యెగసెగసి పడక పోలేదు.

''బాబూ వెంకట్! శ్రీలత డాక్టర్ చదువయితేగానీ పెళ్ళి మాటెత్తొ ద్దని నా నోరు నొక్కేసింది. ఇంక శ్రీహరి వాడికి వుద్యోగం కూడా వచ్చేసింది. కనుక ఓ యింటివాణ్ని చేసేస్తే మన బెంగ తీరుతుంది. ఈ ముసలి ప్రాణమెప్పుడూ పెళ్ళి చూడాలన్న కంటిపీకుడుతో వాగుతోం దేమోనని తోసిపారేయకండి. శ్రీహరికి త్వరగా పెళ్ళి చేసేస్తే ఆ వచ్చే పిల్ల మన శ్రీలతతో కలిసిపోయేందుకు అవకాశం యెంతైనా వుంది. ఏమంటావు?'' అంది కొడుకు ముఖంలోకి నిశితంగా పరికిస్తూ సుందరమ్మ. రాత్రివేళ భోజనాలయ్యేక ఒక గంటసేపు కుటుంబ సభ్యులందరూ చేరి హాలులో పిచ్చాపాటీ, మంచీ - చెడ్డా తర్కించుకోవడం ఆ యింట మొదట్నుంచీ వస్తువన్న ఆచారం. సుబ్బలక్ష్మికి, అత్తగారికి తన మీదగల అవ్యాజ్యానురాగానికి దుఃఖం కట్టలు త్రెంచుకురాగా కళ్ళలో 'గండి'పడి పరకలు పరుగులు మీద కన్నీటి ప్రవాహం బుగ్గల మీంచి ప్రవహిస్తూంటే దు ఖోద్వేగాన్ని మునివంటితో అదిమి పెట్టే వృథా ప్రయత్నంలో పమిటచెంగు నోటికి అడ్డు పెట్టేసుకుంది. మంచం మీద కూర్చునే కోడలి కల్లోలిత హృదయాన్ని పసిగట్టిన సుందరమ్మగారి మనస్సు కకావికలమయిపోగా 'ఇలారా!' అన్నట్టు చేయి జాపి వణుకుతున్న కంఠంతో 'ఎందుకే సుబ్బులూ బాధపడుతున్నావ్?' అన్నారు సుందరమ్మ. సుడిగాలిలా రివ్వున దూసుకు వచ్చి అత్తగారిని వాటేసుకుని భోరుమంది సుబ్బలక్ష్మి. భార్య వాలకం చూసేసరికి వెంకట్రావుగారికి గాభరా యెత్తింది. తన భార్యకింత దుఃఖ కారణం కలిగించిన విషయమేమిటో అర్థంగాక ఆయన అయోమయంలో పడిపోయేరు. శ్రీహరి శ్రీలతల మనస్సు కూడా భారమయిపోయింది ఆ దృశ్యాన్ని చూస్తూంటే.

''చెప్పవే....ఎందుకే యీ యేడుపు? ఇప్పుడేమయిందని?'' అని ఒకటికి రెండుసార్లు గట్టిగా రెట్టిస్తూ కోడలి వీపు మీద చేయివేసి అను నయంగా నిమిరడంతో సుబ్బలక్ష్మి గొంతు పెగల్చుకుంది తిన్నగా కూర్చుంటూ. ''అత్తయ్యా! మిమ్మల్ని చూస్తూంటే నాకేదో దిగులుగా, భయంగా వుంది. రాలిపోయేందుకు సిద్ధంగా వున్న మీరు, మా మంచిని కాంక్షించే మీరు నన్ను కడుపులో పెట్టుకుని ఆదరాభిమానాలు కురిపించిన మీరు, మీ అబ్బాయికి మనవలగురించి యెప్పటికప్పుడు హెచ్చరిస్తూ నా బరువు బాధ్యతలని తగ్గించి నిశ్చింతని కలిగించిన మీరు లేనినాడు నేనేమయిపోవాలి అత్తయ్యా! ఈ యింట అన్నీ సవ్యంగా క్రమపద్ధతిలో జరగడానికి కారకులు మీరు. ఈ నావ అస్తవ్యస్తం పాలుగాకుండా తీరుగా నడిపించే నైపుణ్యత ప్రదర్శించిన నావికులు మీరు. నేనొట్టి మూగము ప్రాణం అనీ మొద్దుబుర్ర అనీ అడవిమాలోకం అనీ మీరు తిట్టిన తిట్ల వెనుకగల ఆదరాభిమానాన్ని గమనించలేని మూర్ఖురాలిని కాదు. అన్నీ తెలిసివుండి ఏమీ తెలియని దానివలె తప్పించుకుంటూ, అన్నీ తెలిసున్న మీ మీద బరువు బాధ్యతలని నెట్టివేసి నా మటుకు నేను వంటింటి కుందే లుగా వ్యవహరిస్తూ నిశ్చితంగా బ్రతుకు వెళ్ళదీస్తున్న స్వార్థపరురాలిని అత్తయ్యా నేను: రేపు యీ యింట క్రొత్త వ్యక్తి కోడలి రూపంలో వచ్చి కలిసిపోగలదా? మీ మాదిరి సన్నర్థం చేసుకోగలదా? నా కూతురిని ఆద రించగలదా? ఇవన్నీ నాకంతుబట్టని ప్రశ్నలే. అందుకే మీరింకో పది కాలాలపాటు చల్లగా వుండి, పాషాణ హృదయాన్ని సహితం కరిగించే నేర్పుగల మీ ప్రజ్ఞతో ఆ వచ్చే పిల్లని కూడా మనలో కలిపేసేందుకు.... అందుకు మీరు మమ్మల్ని వదిలి వెళ్ళకూడదు. నా ఆయుర్దాయం కూడా మీకే యివ్వమని ఆ భగవంతుణ్ని వేడుకుంటున్నాను. ఇక్కడ కూడా పర వరావ స్వార్థపుటాలోచనలని జీర్ణించుకున్న యీ కోడలిని మనసారా క్షమిం

లూయీ బ్రెయిల్ ఎవరు?

అంధులకు పఠిత, లిఖిత లిపి కనుగొన్న వ్యక్తి.

చంది అత్తయ్యా!'' అని వలవలా ఏడుస్తున్న సుబ్బలక్ష్మిని పొదివి పట్టుకుని 'మాటలే రావనుకున్న యీ పిల్లలో యింత భావావేశం వుందా!' అని విస్తుబోయారు సుందరమ్మగారు. ఆవిడకి దుఃఖం వచ్చేసింది కోడలిని చూస్తూంటే. సుబ్బలక్ష్మి భావాలకి, అభిప్రాయాలకి అక్కడున్నవారందరూ విభ్రాంతబోయేరు. 'తల్లి మనస్సు యింత లోతుగా ఆలోచిస్తోందా' అని నివ్వెరపోయాడు శ్రీహరి. ఆ క్షణంలోనే ఒక నిర్ధారణ కొచ్చేగాడు. 'తను చేపట్టే అర్ధాంగి ద్వారా తల్లి మనస్సుని ఎట్టి పరిస్థితులలోను కష్టపెట్ట కూడదనీ నానమ్మకి తల్లి యిచ్చిన గౌరవ మర్యాదలు తన భార్య ద్వారా తల్లికి సంక్రమించేటట్లు చూసే బాధ్యత తనదీ అని. శ్రీలత కంటినిండా నీళ్ళు చివ్వున చిప్పిల్లడంతో గిరుక్కున వెనుదిరిగి తన గదిలోకి వడివడిగా అడుగులు వేసింది. వెంకట్రావుగారు భారంగా నిట్టూర్చి పై కండువా దులుపుకుంటూ తన గదికేసి నడిచేరు. శ్రీహరి కూడా ఆ అత్త కోడళ్ళని ఒంటరిగా వదిలివేస్తూ యీ యింట అద్భుతమైన ఆడవాళ్ళు వెలగారు అని గుండెలు నిండుగా వూపిరి పీల్చుకున్నాడు.

హృదయ భారం తీరేటట్టు విలపించిన ఆ అత్తా కోడళ్ళు తేలికపడ్డ మనస్సులో ఒకరికొకరు మమతామరాగాలు కురిపించే దృక్కులని ప్రసరింపజేస్తూ కొన్ని క్షణాల అలాగే వుండిపోయేరు. భయంకర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ముందుగా తెప్పరిల్లిన సుందరమ్మగారు.

''పిచ్చిపిల్లా! బాధపడకే ఈ లోకంలో ఎందరు తమ కొడుకులకి పెళ్ళిళ్ళు చేసి కోడళ్ళని ఆహ్వానించడం లేదే సుబ్బులూ! అందరూ నీలాగ విపరీత ధోరణి నవలంబించి లేనిపోని భయాందోళనలతో మనః క్లేశాన్ని సృష్టించుకుంటున్నారుటే నీ భయం నాకర్థంగాకపోలేదు. చల్లగా సాగే యీ సంసారంలో యెక్కడ కలతలేర్పడి విచ్ఛిన్నతి నొందుతుందో అనే కదా....నీ భయం. ఇటు చూడు సుబ్బులూ! ఆ భగవంతుడు మంచి మనస్సు కలవాళ్ళకెప్పుడూ మంచే జరిపిస్తాడు. శ్రీహరి నీ వుద్దేశం గ్రహించి యెంత నొచ్చుకుంటాడో అసలైనా ఆలోచించవేమే మొద్దూ! 'తనకింకా పెళ్ళే కాలేదు. తనకి రాబోయే భార్యని తలచుకుని అమ్మ యెంత ఆందోళన చెందుతోంది' అని వాడు గ్రహించేడంటే 'పెళ్ళే వద్దం'టూ భీష్మించుక్కూర్చున్నా తప్పులేదు. అందుకని అనవసర భయాందోళనలని దగ్గరకి రానీయక వరాయి అమ్మగన్న పిల్లని కూడా శ్రీలతగానే భావించి నిండు మనస్సుతో ఆనందంగా ఆహ్వానించు. మన ముఖమే మన మనస్సుకి దర్పణంలాంటిది. ప్రశాంత వదనంతో చిరునవ్వులు వెదజల్లుతూ ఆ పిల్లని ఆహ్వానించి ఆప్యాయతామరాగాలతో అక్కున జేరుకున్నావంటే యెంతటి కఠినచిత్తురాలైన పిల్లయినా క్షణంలో కరిగిపోదుటే. నేను నిన్నెలా గెలుచుకున్నానంటావు .... యీ మంత్రాన్ని వుపయోగించే కాదూ! శ్రీహరి విన్నాడంటే నన్ను మళ్ళీ ఆటలు పట్టిస్తాడు గానీ మన అత్తా కోడళ్ళ పాత్ర పదిమందీ అభినందించేటట్లు మనం నిర్వర్తించేముకదా! నీవు నీ కోడలితో అలాగే వ్యవహరించు. లేచి ముఖం కడుక్కో. ఎంత వుబ్బిపోయి కళ్ళు వాచిపోయాయో అద్దంలో ఒకసారి చూసుకో'' అని మందలించి కోడలిని లోపలికి పంపేసింది సుందరమ్మ.

*

శ్రీహరి వివాహం సరోజతో అతివైభవంగా జరిగిపోయింది. సరోజ పి. యు. సి. చదువుతూండగా శ్రీలత క్లాస్‌మేట్. అణకువ పెద్దలయందు వినయవిధేయతలు పుట్టుకతోనే పుణికిపుచ్చుకున్న సౌమ్యురాలు. సవతి తల్లి పెంపకంలో ఆదరాభిమానాలకి నోచుకోని దురదృష్టవంతురాలు. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టిందేమో మనుషుల కష్టసుఖాలు తెలిసున్నదీ, ఆప్యాయతామరాగాలకి ముఖం వాచిపోయిన వ్యక్తిను. అన్ని విధాల తను కోరుకున్న లక్షణాలు కలిగిన ఆ పిల్లని అన్ని కోణాలలోంచి అదృశ్యంగా పరిశీలించి తన కుటుంబంలో ఒక వ్యక్తిగా కలిసిపోగలదన్న దృఢ విశ్వాస మేర్పడినాక అసలు విషయం బయట పెట్టేడు శ్రీహరి, పలానా డ్రాయింగ్ మాస్టారు రామనాథంగారి పెద్దపిల్ల సరోజని చేసుకోవడం తనకిష్టమంటూ. ఇంట్లోవాళ్ళందరూ విస్తుబోయేరు శ్రీహరి ప్రతిపాదనని విని. ఎప్పుడూ ప్రేమ వ్యవహారంలో చిక్కుకున్నట్లే కనిపించని శ్రీహరి యిప్పుడిదంతా సాగించేడా అన్నదే వారి ఆశ్చర్యానికి కారణం. 'శ్రీహరి అన్నయ్య సరోజలో యేం చూసి చేసుకుంటున్నాడబ్బా' అని తెల్లబోయింది. ఒకటే క్లాసులో వున్నా ఆ పిల్లతో పెద్దగా చనువులేదు శ్రీలతకి. ఆర్థికంగా బీదరికంలో వున్నందు వల్లనే ఏమోగాని సరోజ ఎవ్వరినీ పట్టించుకోక తన చదువేమో తనేమో అన్నట్టు వుండేది. తను రెండు మూడుసార్లు చదువులోగల ఆమె శ్రద్ధకి ముచ్చటపడి పలుకరించబోతే ముభావంగా సమాధానాలిచ్చి తప్పించుకు తిరిగేది. తరువాత చదువు కొనసాగించే స్తోమత లేక సరోజ యింటి పట్టునే వుండిపోయిందని కూడా తనకి తెలుసు. పెద్ద అందగత్తె కూడా కాని సాధారణ యువతి. అటువంటి ఆమెలో అన్నయ్యను ఆకర్షించిన అంశమేమిటి? అయినా ఆ పిల్లతో అన్నయ్యకి పరిచయమెప్పుడు....ఎలా జరిగినట్లు? ఆడపిల్లలనే ఆమడదూరంలో వుంచకలిగిన సరోజ ప్రేమ వ్యవహారం నడిపి, అదీ తన అన్నగారితో పెళ్ళిదాక లాక్కు వచ్చిందీ అంటే తనకెందుకో నమ్మశక్యంగా లేదు. అందరి ఆలోచనలని పసిగట్టిన శ్రీహరి వున్న విషయం చెప్పేశాడు. ఇదేం ప్రేమ....దోమ...వ్యవహారం కాదంటూ అందరి మనస్సులు ఎంతో రిలీఫ్ పొందినట్లు తేలికయ్యేయి. ప్రేమించి పెళ్ళి చేసుకున్న పడతి చేయి ఆ యింటపైనే వుండగలదనీ, తమందరినీ లక్ష్యపెట్టదనీ అంతవరకు గుబులుగా వున్నారందరూ వెంకటేశ్వరస్వామి గుడిలో ఆమెని ఒకసారి అమ్మ చూడటం తటస్థించినట్లు ఎందుకనో ఆమెని చూసీ చూడటంతో తన కోడలిగా యీ అమ్మాయిని చేసుకోవాలన్న బలీయమైన కోరిక ఆవిడలో కలిగినట్లు....దీనికి తమ అభిప్రాయం తెలుపవలసిందిగా కబురు చేయమని శ్రీహరి చెప్పాడు. దాంతో ప్రతీ ఒక్కరికీ శ్రీహరి మనస్సు తెలిసిపోయింది. 'అమ్మా! పైసా కట్నం వద్దనీ పిల్లని చూసిన క్షణంలో కలిగిన కోరికని నెరవేర్చుకోవడమే తమకి యిస్తున్న పెద్ద బహుమతి అనీ నీవు పంపినట్లు వారికి వర్తమానం అందజేయి' అంటున్న శ్రీహరి వుద్దేశ్యం అవగతమయి తల్లిగా పూర్తి ప్రమేయమంతా తనకే చెందుతున్నట్టుగా నడిపించే యీ పెళ్ళి ద్వారా తన విలువని వెయ్యిరెట్లు అధికం చేస్తున్న కొడుకు ముందు చూపుకి పరవశించిపోయింది ఆ మాతృ హృదయం. సరోజతో వివాహం జరగడంలో అభ్యంతరమేమి కనిపించలేదు శ్రీలతకి కూడా. తమ యిద్దరి కుటుంబాల మధ్యవున్న వ్యత్యాసమల్లా ఆస్తి ఒక్కటే. దైవానుగ్రహంవల్ల తమకి డబ్బుకి

లోటులేదు. మరో ఆస్తిపరురాలు యీ యింట కోడలిగా అడుగు పెట్టాలన్న నిబంధనేమీ యీ యింట్లో లేదు. మనిషి మానవత్వానికి విలువనిచ్చే తమకి డబ్బు లేకపోవడం అనర్హత కాదు. నిశితంగా పరికిస్తే సరోజలోను అందాలు తొణికిసలాడతాయి. ఆమె అనాకారి కాదు. ఈ అందం వేరుంటుంది.... రేపు వయస్సు ఒరవడిలో మాసిపోతుంది. అంతమాత్రపుదానికి ప్రాధాన్యత నివ్వడం అవివేకం' అని ఆలోచించింది శ్రీలత.

సరోజ యింట్లో పెద్ద గాలి దుమారమే చెలరేగింది యీ వార్త విని. సవతితల్లి తన కూతురు 'వనజ'నిచ్చి చేస్తాననీ సరోజకి సంబంధం తన కంఠంలో ప్రాణం వుండగా జరగదనీ భర్తతో పోట్లాడుతున్న సమయానికే శ్రీహరి కుటుంబం ఆ యింట అడుగు పెట్టడం సంభవించడం, సరోజ 'పిన్ని' తెల్లముఖం వేయడం ఒక్కసారే జరిగింది. ''అన్నయ్యగారూ! మా అంతట మేము కోరి చేసుకుంటామన్న పిల్ల సరోజగానీ వనజ కాదు. వనజకి వదినగారు మరో సంబంధాన్ని గాలించి చేయలేకపోరు. ఆర్థిక సహాయం కావాలంటే మేము చేస్తాం. నేను కోడలుగా కోరుకుంటున్నది సరోజని'' అంది గంభీరంగా సుబ్బలక్ష్మి. రామనాధానికి పచ్చివెలక్కాయ గొంతులో అడ్డుపడినట్టయింది. ఈ పెళ్ళి ససేమిరా సరోజతో జరగడానికి వీల్లేదనీ అలా జరిగిననాడు తను నూతిలో పడటం ఖాయమని గట్టిగా నొక్కి చెప్పింది భార్య-అలాగని యీ సంబంధం పోనీకూడదనీ వనజతో జరిగేటట్లు చూడకపోతే ఒక్క క్షణం కూడా తనీయింట వుండేది లేదనీ కూడా బెదిరించింది. అతనికి పరిస్థితి యిరకాటంలో పడినట్టయింది. జరుగుతున్న దంతా నిర్లిప్తంగా చూస్తూండిపోయింది సరోజ. తనకి జన్మలో పెళ్ళి అవుతుందని కలలో కూడా వూహించలేదు తను. అటువంటిది యెంతో వున్నత సంస్కారంగల ధనవంతులు కోరి చేసుకుంటాననడం తనని అప్రతిభురాల్నే చేసింది. ఆవిడ తనని గుడిలో చూసినంతమాత్రాన వచ్చి కోడలిగా చేసుకుంటానంటూ కబురు చేయడం అబ్బురంగా తోచింది. తన కలల నాయకి శ్రీలత అన్నగారే 'వరుడు' అని తెలిసిన క్షణం తనింతటి అదృష్టానికి అర్హురాలుగా తగునా అని భయవిహ్వలత అయింది.

జరుగుతున్న రభసకి వెంకట్రావుగారికి చికాకు వేసింది. ఆ అమ్మాయి మేజర్. ఆ ఇంటివారి యిష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తన సమ్మతిని తెలియచేస్తూ అడుగు బయట పెట్టగల ధైర్యాన్ని తన కూతురి ద్వారా కలిగించాలి అనుకున్నారాయన పరిస్థితి చేయి దాటిపోతుందనిపిస్తే. అంతవరకూ రాకుండానే తనే ఒక సూచన రామనాధంగారికి యివ్వాలనీ, కన్నతండ్రిగా, తల్లిలేని పిల్లగా వాత్సల్యానురాగాలు ఆయన మనస్సులో పదిలపర్చుకునే వుండొచ్చని తన మాట శిరసా వహిస్తాడని ఆలోచించి 'బావగారూ! ఒక్కమారు బయటకిలారండి' అని ఆజ్ఞాపిస్తున్నట్టేవున్న ఆయన తీరుకి చేతులు నలుపుకుంటూ వినయంగా బయటకొచ్చేశారు రామనాధంగారు. కాంతమ్మగారు భర్త బయటకి ఆ పెద్దమనిషితో వెళ్ళడం చూసీచూడటంతోనే గంగవెర్రులెత్తిపోయింది. వీళ్ళంతా కలిసి గూడుపుఠాణి జరిపించేస్తున్నారని, సరోజ ఒక్కసారిగా గొప్పింటి కోడలయిపోవడం... సిరిసంపదలతో తులతూగడం వూహకే భరించలేక ఆవిడ తట్టుకోలేక పోతోంది. వనజకి కూడా మంచి పెర్సనాలిటీవున్నా పెద్ద హోదాగల వుద్యోగం బంగళా, కారు వున్న శ్రీహరిని చూస్తూంటే పిచ్చెక్కిపోయి నట్లుంది. అమ్మ చెప్పినట్లు అతను తనని చేసుకుంటానంటే ఎంత బాగుండు....యీ దరిద్రపు ముఖానికింత అదృష్టమా!' అని ఈర్ష్యతో రగిలిపోతోంది. రామనాధంగారు లోపలికి వస్తూనే గంభీరంగా మారి పోయేరు. భార్యని నిప్పులు కురిపిస్తున్నట్లే తీక్షణంగా చూశారు. వెంకట్రావుగారి కుటుంబం వెళ్ళిపోయినట్లుగా కారు కనుమరుగవడంతో శివతాండవం చేసేశారాయన. ''నీ దిక్కున్న చోటికిపో....పోతూ పోతూ నీవు కన్న సంతానాన్ని కూడా వెంటేసుకుని మరీవెళ్ళు. కాదు కూడదంటే నూతిలో పడి చస్తానన్నావుకదూ! ఆ పనేదో చేసి చచ్చే ముందు నీ యిష్ట ప్రకారమే చస్తున్నానంటూ ఒక ముక్క రాసి యేడువు. లేదంటే నేనే పోలీస్‌స్టేషన్‌కి యిప్పుడే పోయి నీవు చచ్చే వుద్దేశ్యంలో వున్నావనీ, దానికి కారణం నా కూతురికి నేను పెండ్లి చేస్తాననడమేనని చెప్పేసి వస్తాను. ఈ యింట నాకు వ్యతిరేకంగా మరోమాట వినిపించిందంటే నేను మనిషిని కాను జాగ్రత్త'' అని హూంకరిస్తున్న భర్తని యే దెయ్యమో ఆవహించినట్లు భీతితో చూస్తూండిపోయింది కాంతమ్మ. 'అమ్మనాయనో! ఆ దగుల్బాజీ వెంకట్రావు నిన్ను బయటికి తీసుకెళ్ళి ఏదో మందు తినిపించేడు నాయనో లేకుంటే యెవ్వరైనా యిలా ఎగిరి ఎరుగుదువా నన్ను చచ్చిపొమ్మంటావా' అంటూ శోకాలు పెడుతున్న ఆమె చెంప ఛెళ్ళుమనిపించేరు రామనాథం. బిత్తరపోయిన కాంతమ్మ ఠక్కున నోరు మూసేసింది. వెంకట్రావుగారి పథకాన్ని అమలులో పెట్టిన రామనాథం విజయాన్ని సాధించేరు. ఉభయ ఖర్చులు వెంకట్రావే భరించగా యెంతో రాద్ధాంతం జరిగిన తరువాత సరోజ వివాహం శ్రీహరితో జరిగిపోయింది. కాంతమ్మ 'ఛస్తాను' అన్నమాట మర్చిపోయింది శాశ్వతంగా.

సుందరమ్మగారి కోరిక శ్రీహరి ద్వారా నెరవేరింది. సరోజ ముఖాన్ని చూస్తూనే అంచనా కట్టింది ఆవిడ యీ పిల్ల బుద్ధిమంతురాలు ... సౌమ్యస్వభావం కలదీ అనీ, సుబ్బలక్ష్మి సుఖపడగలదనీ అంతటితో కోడలి గురించి బెంగదీరి నిశ్చింత యేర్పడిపోయింది సుందరమ్మగారికి. ఆ యింట అడుగిడిన ఆరు నెలలకే సరోజ తలలో నాలికయిపోయింది అందరికీ, ప్రతీ ఒక్కరి నోటా 'అమ్మాయ్ సరోజా!' అనో, ''ఏయ్ వదినా! ఎన్నిసార్లు పిలిచినా రావేం తల్లీ!'' అనే శ్రీలతా ''సరూ! సరూ!'' అని పిలుపుపై పిలుపుతో ఆగడం చేసే శ్రీహరి క్షణం వూపిరి పీల్చుకునే వ్యవధి లేనట్లు బొంగరంలా అంతటా తానే అయి తిరుగుతున్న సరోజని చూస్తూంటే సుందరమ్మగారికి ముచ్చటవేసేది. పనిలో పుట్టి పెరిగిన పిల్లేమో యింట్లో పనివారున్నా స్వయం పర్యవేక్షణలో సక్రమంగా జరిగేటట్లు చూసే ఆమె తాపత్రయానికి నవ్వుకునేవారు శ్రీహరి. సుబ్బలక్ష్మి మాత్రం వంటింటిని కోడలి చేతికి అప్పగించక తనే స్వయంగా వండేది. ఎంత బ్రతిమాలినా వంటపని అప్పగించని అత్తగారిని నిస్సహాయురాలిలా పరికిస్తున్న సరోజని జాలిగా చూస్తూ 'పిచ్చిపిల్లా! పై పనులు దగ్గర వుండి చేయిస్తున్నావు. అది మాత్రం పనికాదూ! అంతగా నీకు వంట చేయాలన్న కోరికగా వుంటే నాకు చిన్న చిన్న పైపై పనులు ప్రక్కన వుండి సహాయం చేయి. సరదాగా క్రొత్త రకాల టిఫిన్లు మధ్యాహ్నం పూట ప్రదర్శించు. ఏదో పాతకాలం దాన్ని

ఆర్యులు మనదేశానికి వచ్చినది....

నాకలాంటివాటి మీద శ్రద్ధ తక్కువ కనుక రోజుకో ప్రయోగం చేసుకో. మా అత్తగారిలా పెద్దతనం మీద పడిందంటే వంటిల్లంతా నీదే యింక'' అని చిరునవ్వులు చిందిస్తున్న అత్తగారిని చూసి 'ఈ వయస్సులో మీరింక విశ్రాంతి తీసుకోవచ్చుకదా నేను వచ్చేశానుగా!' అంది నవ్వుతూ. 'బాగుందమ్మా! విశ్రాంతి తీసుకోవలసినంత వయస్సింకా నాకెక్కడ వచ్చింది? మనవడ్నో, మనవరాల్నో త్వరగా కని యివ్వు. వాడితో ఆడుకుంటూ విశ్రాంతి తీసుకుంటాను. మా అత్తగారికూ్కడా ముని మనవలన్ని త్వరగా యెత్తుకోవాలని ఆరాటంగా వుంది. ముందా పని చూడు' అని నవ్వేస్తున్న అత్తగారి మాటలకి సిగ్గుదొంతరలు క్రమ్ముకురాగా ''పొండి అత్తయ్యా!'' అంది చిన్నగా. అప్పుడే అటుగా వచ్చిన శ్రీహరి ''ఏమిటీ అమ్మని పొమ్మనేదాకా వచ్చిందీ వ్యవహారం. మారుమాట్లాడక ఆవిడ చెప్పిన మాట తు.చ. తప్పకుండా ఆచరించు. త్వరగా పిల్లల్ని కనేసెయ్'' అని తెచ్చిపెట్టుకున్న గంభీరతలో నవ్వుని బిగపెడుతున్న భర్తని చూసి సిగ్గుతో మరి అక్కడొక క్షణం నిలువలేనట్టు పెరటివైపుకి పరుగు తీసింది. కోడలినే అభిమానంగా చూస్తూ 'పిచ్చిపిల్ల' అంటున్న తల్లికేసి ''అమ్మా! కోడలు నీకు నచ్చిందా?'' అన్నాడు చిరునవ్వుతో. 'నచ్చడమా? చాల్లే అది లేకపోతే క్షణం తోచదు నాకు' అన్నారావిడ ప్రేమ వెల్లుబికిరాగా. ''చాలు. ఆ మాటే నీ నోట యెప్పటికీ వినే విధంగా నడుచుకుంటాను'' అన్నాడు అభిమానంగా. సుబ్బలక్ష్మి హృదయం ద్రవించిపోయింది కొడుకు మాటలకి. కోడలు పరిసర ప్రాంతాలలో లేదని నిర్ధారణకి వచ్చి చిన్నగా అంది ''ఒరేయ్ హరీ! ఏదో తెలిసీ తెలియక లేనిపోని భయాందోళనలని వెలిబుచ్చేనని క్షణ క్షణం బాధపడుతున్నా నేమిట్రా! ఆనాటి సంఘటననింక మర్చిపో సరోజ నా ప్రాణం. ఆ పిల్లవల్ల నాకేవిధమయిన మనస్తాపం కలుగదన్న నమ్మకం నాకుంది. నీవు నిశ్చింతగా వుంటూ మా ఆడవాళ్ళనిలా వదిలేయ్'' అంది ఆప్యాయంగా.

నరకకూపంలాంటి పుట్టింటి నుండి బయటపడిన సరోజ అత్తవారిల్లు స్వర్గలోకంగాను అందలి మనుష్యులందరూ దేవతా స్వరూపులుగాను తలచింది. తన జీవితంలో వూహకి కూడా అందుబాటులోకిరాని యెన్నో అపురూప వరాలు యీ యింట లభ్యమవుతూంటే తల మునకలయిపోతూ ప్రతీ ఒక్కరియందు కృతజ్ఞతతో ఆమె నరనరాన పులకించిపోయింది. తన యింతటి అదృష్టాన్ని చూసి కళ్ళల్లో నిప్పులు పోసుకునే పినతల్లి వారి సంతానం దృష్టి దోషమెక్కడ తనకి వాటిల్లుతుందోనన్న భయం ముప్పిరి గొనగా పుట్టింటికే వెళ్ళడం మానుకుంది. తండ్రి రామనాథం కూతుర్ని చూసేందుకు వారానికి ఒకసారైనా వస్తూనే వున్నారు. 'తను పెళ్ళి చేసుకుని కూతురికి తీరని అన్యాయాన్ని చేసేడనీ, అంతులేని కష్టాలని భార్య ద్వారా చవిచూపిస్తున్నాడ'ని క్రుంగిపోయిన ఆయన కూతురి అదృష్టాన్ని కళ్ళారా చూసి యింటికి పిలవబుద్ధిగాక లాంఛనప్రాయంగా 'పండుగకి రామ్మా!' అని పిల్చినా ''మీరే వచ్చేయండి నాన్నా! నేను లేకపోతే ఒక్క క్షణం గడవదు' అంటున్న కూతురి మనస్సు గ్రహించి 'నీకెక్కడ సుఖంగావుంటే అక్కడే పండుగ తల్లీ! ముంటల్లోంచి బయటపడి పూలవనంలో చేరిన నిన్ను రమ్మనడం భావ్యం కాదు. నేను పండుగనాడు సాయంత్రం వచ్చి ఒకసారి చూసిపోతాను' అని గద్గద స్వరంతో బాధపడుతున్న తండ్రిని మౌనంగా చూస్తూండిపోయింది. 'పెద్దాయన వచ్చి నోరు విడిచి కన్నకూతురిని పండుగకి రమ్మని పిలుస్తూంటే రానని నిక్కచ్చిగా చెప్పేయడం భావ్యం కాదు సరోజా! సాయంత్రానికి వచ్చేసేటట్లు వెళ్ళిరాకూడదూ! ఆయన మనస్సూ సంతోషిస్తుంది' అంటున్న అత్తగారిని ఒకసారి కళ్ళెత్తి చూసి తల దించుకుంది సరోజ. 'అత్తయ్యా! నాకు నిజమైన పండుగ యీ యింటే వుంది. నా కిష్టమైన నాన్న యిక్కడికే వస్తే మరింత సంతోషంగా వుంటుంది. పండుగపూట యిందరు పుణ్యమూర్తుల నొదిలేసి సంకుచిత్వంతో కుళ్ళిపోతున్న ఆ యింట మసలలేను. నాన్నగారికంటే తప్పదు. నాకా అవసరంలేదు'' అంటూ లోనికి వెళ్ళిపోతున్న కోడలిని నిర్ఘాంతపోతూ చూసి ''అన్నయ్యగారూ! కోడలి మాటలు పట్టించుకోకండి చిన్నపిల్ల. ఉడుకురక్తం మిమ్మల్ని నొప్పించాలని కాకున్నా ఆ పిన్నంటే చిన్నప్పట్నుంచీ కలిగిన భయంవల్ల తనక్కడ దొరకని ఆప్యాయతానురాగాలు కాస్త యింట లభ్యమవడంతో పిచ్చిముఖం యేమిటోమిటో వాగేస్తోంది. మీరు మాత్రం పండుగనాడు తప్పకరండి' అంటున్న సుబ్బలక్ష్మిని వారించేరు ఆయన. ''సరోజ నగ్నసత్యం తెలిపింది చెల్లెమ్మా! నిజంగా మీరంతా దేవతలు మిమ్మల్ని వదిలి క్షణం వుండలేని పరిస్థితిలో సరోజ వుందంటే ఆశ్చర్యం లేదు. సరోజ రానని అన్నందుకు నాకే విచారమూ లేదు. నేను తప్పక వచ్చి మీ సంతోషంలో పాలుపంచుకుంటాను తల్లీ! మరి వస్తాను'' అంటూ మెల్లగా అడుగులేసుకుంటూ వెళ్ళిపోయేరు.

*

కాలెండర్లు చకచక మారిపోతున్నాయి. శ్రీలత ఎమ్. బి. బి. యస్. పాస్ అయి పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా తీసుకుని చిల్డ్రన్ స్పెషలిస్ట్‌గా తను చదివిన మెడికల్ కాలేజీ హాస్పటల్‌లోనే డాక్టర్‌గా నియమింప బడటంతో తను కన్న కలల ఫలితమానన్నమయిందని మురిసిపోయింది. సుందరమ్మగారు కూడా మనవరాలిని డాక్టర్‌గా చూడగలిగేనన్న తృప్తితో గుండెలనిండా సంతోషమావరించగా ''శ్రీలతా! ఇంక నాకు బెంగలేదే తల్లీ! ఈ కాస్త ప్రాణం గుటుక్కుమన్నా చింతలేదు. నీవు చల్లగా నూరేళ్ళు పసిపాపలని కాపాడుతూ నిర్భాగ్య తల్లుల కళ్ళల్లో కాంతిపుంజాలను వెదజల్లు. నాకిచ్చిన మాట తప్పకు. నీవు త్వరలో పెళ్ళి చేసుకుని నిన్ను కన్నవారిని సంతోషపెట్టు. నిన్ను అక్కడ్నుంచే దీవిస్తాను' అంటూ రెండు చేతులూ పైకి ఎత్తి చూపింది. ఆవిడ కంఠం దుఃఖంవల్ల పూడుకుపోతూ చిన్నగా వణికింది.

శ్రీలత పరుగున నానమ్మ దగ్గరికి చేరి రెండు చేతులూ చుట్టేస్తూ ''లేదు....నానమ్మా! నేను తప్పక పెళ్ళి చేసుకుంటాను. ఆ విషయంలో నీవు నిశ్చింతగా వుండు అప్పటివరకు నీవు తప్పక బ్రతుకుతావు'' అంది కంటినిండా నీరు గిర్రున తిరుగుతూండగా. అంతేగానీ 'యీ క్షణంలో నేను పెళ్ళికి తయారు' అన్న ముక్క రాదు యీ పిల్ల నోట్లోంచి అని దిగులు చెందింది ఆవిడ. వెంకట్రావుగారు కూడా కూతురి వివాహం చేసేయాలనీ, తల్లి చిరకాల వాంఛ తీర్చాలనీ మనస్సులో గట్టిగా నిర్ణయించుకున్నారు. 'ఇంక యీ విషయంలో శ్రీలత మాట వినేదిలే'దని నిక్కచ్చిగా

జైన తీర్థంకరులు 24 మంది. వారిలో చివరి వ్యక్తి....

అనుకున్నారు. అయితే ఆ రాత్రి యెవ్వరూ వూహించని దారుణం జరిగి పోయింది.

"ఎన్నెన్ని కోరికలు తీర్చినా వాటికంతంటూ వుండదు. ఈ రోజు మనవరాలి పెళ్ళంటావు. రేపు ఆమె పిల్లల్ని కళ్ళారా చూసేక అనీ.... ఆపైన మునిమనవల ముద్దు మాటలు వినేసి అనీ....కోరికలకంతెక్కడ? వాటికి తృప్తి ఎక్కడ?? ఇంక నావల్లకాదు" అన్నట్లు ఆ భగవంతుడు సుందరమ్మగారి ప్రాణాలని గుప్పిట యిరికించుకుని, అందరూ గాఢనిద్రలో వున్న సమయం చూసుకుని చల్లగా జారుకున్నాడు. రాత్రి చక్కగా అందరిలో సంతోషంగా మాట్లాడిన ఆవిడ తెల్లవారేసరికి కట్టెలా మిగిలి పోవడం గ్రహించిన యింటిల్లిపాదీ ఘొల్లుమన్నారు. అందరికీ అనిపించింది ఒక్కటే శ్రీలతని డాక్టర్‌గా చూడాలన్న ప్రగాఢవాంఛే ఆవిడ్నింతకాలం జీవించి వుండేటట్లు చేసిందని.

కాలం యెంతటి గాయాన్నయినా మాన్పుతుంది. సుందరమ్మగారి తలంపు ఆ యింట తీపి గుర్తుగా మిగిలిపోయింది. ఈ మధ్య కాలంలో శ్రీహరి యిద్దరు బిడ్డల తండ్రి హోదాని సంపాదించేరు.

"శ్రీలతా! తొందరగా పెళ్ళి చేసుకోవే యిప్పటికైనా! మా మురళికి మళ్ళీ వార యెక్కువయిపోతుంది కోడలు పుట్టడం ఆలశ్యం అయితే" అని శ్రీహరి వేళాకోళం చేస్తూంటే 'ఇరవై సంవత్సరాల తేడా వున్నా నేను భయ పడేదిలేదు. శ్రీలత కూతురు నా కోడలయితీరుతుంది. ఆఁ" అని సరోజ ఆటలు పట్టించినా శ్రీలత నవ్వేసి వూరుకుండిపోయింది కానీ మీ యిష్ట ప్రకారమే వరుణ్ని చూడొచ్చు అని గ్రీన్ సిగ్నల్ యివ్వకపోవడంతో యింక వుండబట్టలేక వెంకట్రావుగారే కదిలించి చూశారు.

"అమ్మా శ్రీలతా! చదువుకుని డాక్టర్నవ్వాలి అన్నావు. అయ్యేవు. డాక్టర్‌గా స్థిరపడ్డావు కూడా. మిగిలిన ఆ శుభకార్యం కూడా మా చేతుల మీదుగా కానిచ్చేస్తే యింక మాకు కావలసిందింకేమిలేదు తల్లీ! నా ఎరికలో ఒకటి, రెండు సంబంధాలు వున్నాయి. పిల్లవాడు యోగ్యుడు నీ చదువుకి తగ్గవాడు. మాట్లాడమంటావా?" అని అడిగి యెంతో ఆతృతగా శ్రీలత జవాబుకై ఎదురుచూశారు ఆయన. ప్రతీ ఒక్కరి కళ్ళల్లోని ఆరాటం గమనించిన శ్రీలత నవ్వుకుంది యెందుకో వీళ్ళకింత తొందర పెళ్ళంటే అనుకుని.

అసలు సంగతి, అప్పటికే పార్ధసారధి ఆమె జీవితంలో ప్రవేశించాడు. అతనితో తనకింకా పూర్తి అవగాహన చేసుకునేటంత వ్యవధి చాలనందున మరికొన్ని రోజులు పోయాక తన అభిప్రాయాన్ని బయటపెట్టదల్చుకుంది. తన మాట కాదనరన్న ధృఢనమ్మకంతో సారధితో చనువుగా మసలుతూ, సినిమాలకీ, పార్కులకీ వీలుచేసుకుని వెళ్ళడం సాగిస్తోంది. అతన్ని సాధ్యమయినంత దగ్గరగా మసలుతూ పరిశీలించాలన్న దృష్టితో ఎక్కడికి రమ్మన్నా కాదనక 'ఒ. కె' అనేస్తోంది. అయితే తన పరిధులను తనెవ్వరూ దాటవలసిన పనిగానీ, అందుకు దోహదకారిగా సారధి ప్రవర్తించి తనని యిబ్బంది పెట్టడంగానీ జరుగకపోవడంతో అతనిలోగల హుందాతనం, ఏకాంతంలో కూడా గౌరవ మర్యాదలతో మెలగడం తనని అమితంగా ఆకర్షించేటట్లు చేసింది.

చిన్నగా తనలో తనే నవ్వుకుంటున్న శ్రీలతని చూస్తూ "ఏం లతా మాట్లాడవు నేనడిగినదానికి?" అంటున్న తండ్రికేసి వులిక్కిపడి చూసింది. "అప్పుడే ఏమంత తొందర నాన్నా! ఇంకా స్థిరపడనీ నన్ను. నాకిప్పట్లో చేసుకోవాలని లేదం"టూ యింక మాట్లాడే అవకాశమీయక పనున్నట్లు అక్కడ్నించి కదలిపోయింది.

వెంకట్రావుగారికెందుకో అనుమానం వేసింది, శ్రీలతకి పెళ్ళి యిప్పట్లో నిజంగా వద్దా! లేక ఎవరి ప్రేమలోనయినా పడి....ఆ విషయం తరచి అడిగేందుకైనా లేకుండా నిష్క్రమించిన కూతుర్ని తల్చుకుని బాధ పడ్డారాయన. శ్రీహరి అమాయకంగా కనిపించే చెల్లెల్ని మరో విధంగా వూహించలేదెవ్వరూ. 'నిజంగానే యిప్పట్లో పెండ్లి రంధిలో చిక్కుకు పోవడం శ్రీలతకి యిష్టంలేదేమో డాక్టర్‌గా మంచి పేరు తెచ్చుకునే ధ్యాసలో కొట్టుమిట్టాడుతోంది కామోసు' అనే భావించేరు.

శ్రీలత మెడికల్ కాన్ఫరెన్స్ వుందంటూ వారం రోజులవరకూ రావడం పడదనీ బెంగుళూరు వెళ్ళి అప్పటికి ఐదు రోజులయింది. "అత్త రేపొస్తుందికదూ....డాడీ" అని అడుగుతున్న సుందరి, మురళిలను దగ్గరకు తీసుకుంటూ 'అవును ఏం అప్పుడే బెంగ పెట్టేసుకున్నారా అత్తకోసం?' అని నవ్వుతూ అడిగేరు శ్రీహరి. వెంకట్రావుగారికి మధ్య శ్రీలతని తల్చుకుంటుంటే దిగులుగా వుంది. అమ్మ పోరుపెట్టినప్పుడే దానికా మూడు ముళ్ళూ వేయించేసివుంటే. తను తల్లిమాట పెడచెవినిపెట్టి తప్పు చేశాడా.... అని మథనపడసాగేరు. కూతురు బెంగుళూరు వెళుతున్న రోజున ఆర్తిగా తిరిగి చూడగలనో....లేదోనన్నట్టు తనివితీరా రెప్పవేయక చూస్తూంటే శ్రీలత "ఏమిటి నాన్నా అలా కొత్తగా చూస్తున్నారు?" అంది వింతగా. వెంకట్రావుగారు 'ఏమీలేదు తల్లీ.... వెళ్ళిరా!' అన్నారు.

"అత్తింటికి పంపుతున్నట్టు అలా డీలాగా అయిపోయేరేమిటి నాన్నా! వారం రోజుల్లో యిక్కడుండనూ" అంది కిలకిలా నవ్వుతూ.

"అదేనమ్మా నా బాధ నిజంగా నీవు అత్తవారింటికి వెళుతూంటే నేను డీలాపడాల్సిన పనిలేదు. ఆ విచారంలో కూడా అవ్యక్తానందం యిమిడివుంది. ఆ ఘడియ చూడగలనా అని మా అమ్మ మాదిరి బాధ పడుతున్నాను" అన్నారు ఆవేదనగా. శ్రీలత తండ్రినలా చూసేసరికి తల్లడిల్లిపోయింది. "నాన్నా! మీరింకెక్కువ ఎదురుచూడవలసిన పనిలేదు. త్వరలోనే పెళ్ళికి సుముఖురాల్ని అవుతాను" అని ముఖమెర్రబడగా సిగ్గు పడింది. అప్పటికీ సారథిని ప్రేమిస్తున్నట్లు బయటపెట్టే సాహసం చేయలేక పోయింది. ఆ రోజు శ్రీలత వచ్చే రోజు. వెంకట్రావుగారికెంతో సంబరంగా వుంది. వారం రోజులనుండి ఆమె అలికిడి లేక యిల్లు చిన్నబోయిందేమో యివాళ వచ్చేస్తుందన్న సంతోషం నిలువనీయడం లేదాయన్ని. సుందరికి తన తల్లి పేరు పెట్టాడు శ్రీహరి. అందుకని ఆయన కెవ్వరూ మనవరాలిని పేరుతో పిలువబుద్ధిగాక 'అమ్మా!' అనే పిలుస్తారు. "అమ్మా....మురళీ! అని యిద్దర్నీ పిలిచి చేరదీసి అప్పటికే పదిసార్లో చెప్పివుంటారు 'మీ అత్త యీ రోజు యేదో క్షణంలో వచ్చేస్తుందర్రా!' అంటూ. వాళ్ళకీ సంబరంగానే వుంది. ఈ మధ్య వుదయం ఫలహారం తేలికగా తీసుకుంటు న్నారు వెంకట్రావుగారు. వయస్సు పెరుగుతోంది హెవీ బ్రేక్ ఫాస్ట్ మంచిది

కాదంటూ ఆయనకోసమని గోధుమ జావ తయారుచేసి చిక్కటి పెరుగులో చిటికెడు వుప్పు కలిపి ఆ గోధుమ జావని మామగారికి తెచ్చియిచ్చింది సరోజ. పిల్లలిద్దర్నీ 'చపాతి' తిందురుగాని రండంటూ తీసుకెళ్ళింది. పిల్లలు టిఫిన్ తిన్నాక 'తాతగారి దగ్గర్నుండి ఖాళీగ్లాసు తెచ్చిపెట్టు మురళీ' అని పంపింది. వెళ్ళిన మరునిమిషం రివ్వున పరుగెట్టుకొచ్చి 'తాతగారు బయంగా వున్నారు. చూస్తున్నారుగానీ పిలిస్తే పలకడంలేదు' అన్నాడు మురళి రొప్పుతూ. సుందరి 'తాతయ్యా! తాతయ్యా!' అని కుదిపివేస్తూ యేడుస్తోంది. క్షణాల మీద శ్రీహరి, సుబ్బలక్ష్మి, సరోజ, పనివాళ్ళు అక్కడికి చేరుకున్నారు. ఆయనింక మన లోకంలో లేరని తెలిసిన మరుక్షణం ఆ యిల్లు దద్దరిల్లిపోయింది యేడ్పులతో. అప్పుడే ఆటో దిగుతున్న శ్రీలత యింట్లోంచి వినవస్తున్న శోకాలకి గుండెలు దడదడ కొట్టుకుంటూండగా పరుగు పరుగున చేతిలో పళ్ళబుట్టతో వచ్చి తండ్రిని స్థితిలో చూసి సర్పదష్టలా నిలబడిపోయింది. చేతిలోని పళ్ళబుట్ట జారి పళ్ళన్నీ చెల్లా చెదురుగా నేలమీద దొర్లిపోయాయి. తండ్రి కిష్టమని ప్రత్యేకంగా యెంచి తెచ్చిన అనాసపళ్ళు, యాపిల్స్ తనని చూసి వెక్కిరిస్తున్నట్లు వూగిస లాడేయి. ''అత్తా! ఇప్పటిదాకా తాతయ్యేమో నీ ప్రస్తావంటూ బోల్డుసార్లు చెప్పేరు మాతో. ఇప్పుడేమో మాట్లాడటమేలేదు. నీవు పిలువు అత్తా పలుకుతారేమో'' అంటున్న మురళిని వాటేసుకుని భోరుమంది తండ్రిని పరీక్షించిన శ్రీలత.

సుబ్బలక్ష్మి కట్టెలా విరుచుకుపడి స్పృహకోల్పోయింది. సరోజకు విపరీతపు దుఃఖంగానే వుంది. తన చేతుల మీదుగా జావ యిచ్చిన పది నిమిషాలు కూడా కాలేదు. ఆఖరిసారిగా మామగారిని పలుకరించింది తనే ''జావ తీసుకోండంటూ''. ఎవరూ గమనించకుండా లోపలికి పరుగెట్టి గ్లాసులో సగానికి పైగా జావ కాస్తా తను త్రాగేసింది. 'ఒకవేళ యే విష ప్పురుగో ఆ జావలో పడి మామగారి ప్రాణం పోలేదుకదా....'అనే అనుమానం తోచి. కానీ 'అటువంటిదేం జరుగలేదనీ, మామగారు అనాయాస మరణంతోనే పోయారనేందుకు నిదర్శనంగా తను చెక్కుచెదరకుండా బ్రతికివుండటమే' అనుకుంది. తల్లీ కొడుకులకి యే రోగంతోను తీసుకోకుండా అనాయాసపు మరణం సంభవించడం ఎంత అదృష్టం చేసుకోబట్టి వాటిల్లు తుంది? నిజంగా మృత్యువు వీరి పాలిట దేవతే' అని చుట్టుప్రక్కలవారి ప్రశంసలతో శ్రీహరి చేతి మీదుగా వైభవంగా శాశ్వతంగా అంతిమయాత్రకి తరలిపోయారు వెంకట్రావుగారు.

*

శ్రీహరికి తొందరగా వుంది చెల్లెలి పెళ్ళి విషయం. ఎలాగైనా యీ యేడాది ఒకింటిదాన్ని చేసేయాలన్న పట్టుదల పెరిగిందతనిలో. తనకి నచ్చిన సంబంధం చూసి ముహూర్తం నిర్ణయించి 'పెళ్లికి సిద్ధంగా వుండు' అని శ్రీలతకి అల్టిమేటమ్ జారీ చేయాలన్నంత కసిగా వుంది. తండ్రి పోయేందుకు వారం రోజుల ముందర శ్రీలత బెంగుళూరు వెడుతూండగా అన్నమాటలు శ్రీహరికి పదేపదే గుర్తుకొచ్చి అతని మనస్సుని కలతబారేటట్లు చేయడమే అందుకు కారణం. ఇంట్లో మునుపటి నవ్వులు హాస్యాలస్థానే ఒక విధమైన గంభీర వాతావరణం చోటు చేసుకుంది. శ్రీలతతో మనస్సు విప్పి ఆప్యాయంగా మాట్లాడటమే మానేసింది సుబ్బలక్ష్మి. 'పిల్లల కోరికలు తలిదండ్రులు తీరుస్తున్నప్పుడు వారి ముచ్చట తీరే బాధ్యత యీ పిల్లల కెందుకు వుండదో? తన అత్తగారు శ్రీలత పెళ్ళి గురించి కలవరించింది. భర్త అదే దిగులుతో కన్ను మూశారు. ఇంక తను మాత్రం చూస్తాడన్న గ్యారంటీ యెక్కడ? అఘోరించనీ యీ రోజు వయస్సు వేడిలో పెళ్ళి వద్దంటూ గొప్ప ఆశయాలు వెలగబెట్టినా చేయి దాటిపోయిన తరుణంలో పరితపిస్తుంది' అని లోలోన కుమిలిపోసాగింది ఆవిడ.

శ్రీహరికి యే సంబంధమూ ఒక పట్టాన నచ్చడంలేదు. వరుడు ఆస్తిపరుడయివుండాలి. ఇక్కడ తాను డబ్బుకి ప్రాధాన్యతనిస్తున్నది శ్రీలతని డబ్బుకోసమే చేసుకునేవాడయితే ఆమెనింక సుఖపెట్టలేడు. మంచి శరీరపుష్ఠి కలిగి ఆరోగ్యవంతుడుగా ఒడ్డుపొడుగు కలిగి వుండాలి. అందానికి చెల్లెలికి సమవుజ్జీగా వుండాలి. చదువులో ఆమెని మించినవాడయితే ఆ తరువాత ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌కి లోనయి శ్రీలతని బాధించే దుస్థితి వాటిల్లే పరిస్థితులుండవు. ఇన్ని సుగుణాలు కలవాడు దొరికేది ఎలా? అంతుబట్టక పిచ్చెక్కేటట్టువుంది. తన ఆవేదననంతా భార్యముందు వెళ్ళగ్రక్కేడు 'మీ ముద్దుల చెల్లి వరాన్వేషణకి ప్రపంచ పర్యటన పెట్టుకోరాదూ!'' అని సరదాగా హాస్యమాడింది. అసలే చికాకుగా వున్న శ్రీహరికి భార్య వేళాకోళం రుచించక సీరియస్ అయిపోయాడు. ''అవును నీకేమంత అవస్థలు పడకుండా మొగుడు వెధవని కాళ్ళ దగ్గరకే వచ్చేశాను కదూ! అందరూ మా అమ్మమాదిరే వుంటారా కోరి కోడల్ని చేసుకుంటా నంటూ సకాలంలో అన్నీ అమిరిపోయిన నీకు హాస్యంగానే వుంటుందిలే'' అన్నాడు కోపంగా. సరోజ చిన్నబుచ్చుకోలేదు భర్త ధోరణికి. ఆరాధన నిండిన కళ్ళతో ''ఆ మాట రోజూ భగవంతుణ్ని స్మరించుకున్నప్పుడల్లా అత్తగారికి మనస్సులో నమస్కరించుకుంటూ వుంటాను. నేనెక్కడ వుండేదాన్ని యెక్కడికి చేరుకున్నానో అనుక్షణం గుర్తుచేసుకుంటూనే వున్నాను. నాకీ బిక్ష పెట్టిన అత్తగార్కి, నన్నింత సుఖపడేటట్టు చేసిన మీకు యేమిచ్చినా ఋణ తీరదు. 'జన్మజన్మలకీ యీ భర్తనీ, ఆ అత్తగారినే యివ్వు తండ్రీ' అని ప్రతీరోజు ప్రార్థిస్తాను తెలుసా?'' అంటూ శ్రీహరి రెండు చేతులూ అందిపుచ్చుకుని ముద్దు పెట్టుకుంది. భార్య ప్రవర్తనకి శ్రీహరి మనస్సు చలించిపోయింది.

భర్తని మరింత గట్టిగా గుండెల కదుముకుంటూ ''నేను నిజంగా కొద్ది రోజులు శలవు పెట్టి వరాన్వేషణలో పడమని ఆరాటంతో అన్నాను. శ్రీలత చిన్నపిల్లేంకాదిప్పుడు వయస్సు ముదిరిపోతే ఆపైన మనమెంత తపస్సు చేసినా ఆ కళ్యాణ ఘడియ రాకపోవచ్చునే నా ఆదుర్దా'' అంది సరోజ భర్త గుండెల్లో గువ్వపిట్టలా ఒదిగిపోతూ.

మంచినీళ్ళకని లేచి వంటింటివైపుకి వెడుతున్న సుబ్బలక్ష్మికి శ్రీలత పేరు వినరావడంతో భార్యాభర్తల సంభాషణ వినకూడదన్న విచక్షణా జ్ఞానం వున్నా కాళ్ళు వేలకి అంటుకుపోవడంతో, సహజసిద్ధమైన కుతూహలంతో వారి మాటలన్నీ వినడం సంభవించింది. వారికి, తన కూతురి మీదగల వాత్సల్యాభిమానాలకి ముగ్ధురాలవుతూ గబగబా అక్కడ్నించి కదలి కళ్ళొత్తుకుంది 'దాని ముఖాన ఆ కళ్యాణ ఘడియ

ఐ. ఎఫ్. సి. ఐ అంటే.... [illegible]

రాసి పెట్టివుందో లేదో' అనుకుంటూ.

అనుకున్నవన్నీ అనుకున్నట్టే జరిగితే మానవుడికి భగవంతుడవే వాడొకడున్నాడని జ్ఞప్తికి వచ్చేదెవ్వరు? చెల్లెలికి తన పర్యవేక్షణలో అపురూప వ్యక్తిని సాధించి తీసుకురావాలని తహతహలాడుతున్న శ్రీహరి నెత్తిమీద పిడుగు పడినట్లయింది. ఆ రోజు రాత్రి భోజనానంతరం సమావేశమయ్యే సమయంలో శ్రీలత చెప్పిన వార్త విని భయంకర నిశ్శబ్దం కొన్ని నిమిషాలు రాజ్యమేలిందక్కడ. భర్త యేవాడయితే తనని వదలి పోయేడో ఆనాటినుండి శ్రద్ధాసక్తులు నశించినట్లు జీవిస్తున్న సుబ్బలక్ష్మి కూతురి గురించి పట్టించుకోవడం మానేసింది.

''మంచిది శ్రీలతా! నీకుగా నీవు పెళ్ళి విషయంలో నిర్ణయం తీసుకోవడం తప్పుగా భావించను. అన్నగారిగా నాకీమాత్రపు విలువనిచ్చి ముందుగా తెలియపర్చినందుకు సంతోషం. ఈ జన్మకింక నీ పెండ్లి చూసే రాత మా ముఖాన వుందా....అని తల్లడిల్లిపోతున్న మా హృదయాల మీద నీవు 'పెండ్లి చేసుకుంటున్నాను' అనడం పన్నీటిజల్లు కురిపించినట్లే అయింది. అయితే నీ అన్న నీ వివాహం జరిపించడనుకున్నావా? నీకు చెందబోయే సగంవాటా ఆస్థి నీతోపాటు కాళ్ళు వచ్చి కదలిపోయినందున, నాకు తరిగిపోతుందన్న స్వార్థంతో కూడిన భయంతో నీ పెళ్ళి తలపెట్టడమేలేదు వీడు అని తలపోశావా? ఎందుకిలా చేశావు శ్రీ? మనవాళ్ళల్లో శాఖాంతరమైనా నాకింత బాధలేకపోవునే? నాకెందుకో ఆ పార్థసారధి అంత నచ్చలేదు. భాషాంతర వివాహమన్న అభ్యంతరమొక్కటేకాదు....నా కతనిమీద సదభిప్రాయంలేదు చూసినది ఒకటి రెండుసార్లయినా'' అన్నాడు బాధగా.

''ఛ....ఛ...ఎంత మాటంటున్నావు అన్నయ్యా! నా క్షేమం కోరే మీరు నాకు కీడు తలపెడతారని భావించే రాక్షసురాల్నికాదు. మనిషి మంచితనానికి ప్రాధాన్యతనిచ్చే నిన్ను డబ్బు మనిషిగా యెలా పరిగణిస్తాననుకున్నావు? పార్థసారధిని చాలకాలంనుంచి శ్రద్ధగా గమనించిన తరువాతే అతన్ని నా జీవిత భాగస్వామిగా యెంచుకునేందుకు స్థిరాభిప్రాయానికి వచ్చేను. నా ఆశలనీ, ఆశయాలనీ యీ రోజువరకూ తీరుస్తూ, నాకో వ్యక్తిత్వాన్ని, నాకంటూ స్వతంత్రాభిప్రాయాలని యేర్పరచి వాటికో విలువనిచ్చినందుకు మీనుండి సంపూర్ణ సహకారముండగలదన్న ఆత్మవిశ్వాసంతో నాకు నచ్చిన వ్యక్తితో చనువేర్పరచుకుని పెండ్లివరకూ ఆలోచించగలిగేను. అతను తమిళుడు అన్న అభ్యంతరం తప్ప మరేమీ కనిపించడంలేదు, లోపం. నన్ను అర్థంచేసుకుని మనస్పూర్తిగా ఆశీర్వదిస్తారని కొండంత ఆశతో వున్నాను'' అంది కంటినిండా నీళ్ళు సుళ్ళు తిరుగుతూండగా.

శ్రీహరి హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయి. తన ముద్దుల చెల్లెలిపై బుద్దెరిగిననాటినుండీ ఆగ్రహాన్ని ప్రదర్శించి యెరుగడేమో యిప్పుడు కూడా కళ్ళెర్రజేయకూడదన్న వుద్దేశంతో అతికష్టం మీద తనని తాను నిగ్రహించుకుంటూ కోపావేశాన్నణగద్రొక్క ప్రయత్నిస్తున్నాడు. ఎంత సరిపెట్టుకోజూసినా పార్థసారధి తనకి నచ్చుతంలేదు. చామనచాయరంగుతో వంకర నవ్వుతో వుహు....శ్రీలత మోసపోతోంది. సిక్త్సెన్సేదో తనని హెచ్చరిస్తున్నట్లు శ్రీలత అధఃపాతాళంలోకి కూరుకుపోతూ 'అన్నయ్యా!' అని దీనంగా ఆర్తాలాపన చేస్తున్నట్లు తోచి ''వీల్లేదు యీ పెళ్ళి జరగడానికి వీల్లేదు'' అని పిచ్చివాడిలా బిగ్గరగా అరిచాడు. ఇంటిల్లిపాదీ స్థంభించిపోయారు భయంతో. అన్నగారి నా భీకరాకృతిలో మునుపు ఎన్నడూ చూసెరుగదేమో శ్రీలత గజగజ వణికిపోతూ భయంభయంగా సోఫాలో చతికిలబడి వెనక్కి జార్లబడి కళ్ళు మూసుకుంది. ఆ కంటినుండి అవిరామంగా కన్నీటిధారలు చెక్కిళ్ళను తడిపివేస్తున్నాయి. 'ఏమిటి తన కర్తవ్యమిప్పుడు? అల్లారుముద్దుగా, అడిగిందే ఆలశ్యంగా తన కోరికలని తీరుస్తూ మురిపెంగా చూసుకుంటున్న తల్లీ, అన్నల మాటని శిరసావహించి సారధిని తిరస్కరించాలా? లేక జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టమైన వివాహ విషయంలో ధైర్యంచేసి తనకి నచ్చిన వ్యక్తిని చేబట్టి బ్రతుకు నందనవనం చేసుకునేందుకు రక్తసంబంధీకులని కాదంటూ వారి మాట పెడచెవిని పెట్టి తన దారిన తాను పోవాలా? శ్రీలత మనస్సు కకావికలమయిపోయింది. చివరికొక నిర్ణయానికి వచ్చిన ఆమె ముఖం స్వేద బిందువులతో నిండిపోయింది. కర్చీఫ్‌తో ముఖాన్ని సుతారంగా అద్దుకుంటూ మాటలు కూడగట్టుకుంటున్నదానివలె మంద్రస్వరాన తన నిశ్చయాన్ని తెలియజేసింది. ''అన్నయ్యా! మిమ్మల్నందర్నీ కష్టపెట్టి నేను వుద్ధరించే సుఖమేముంది? ఇంత ప్రతిఘటన నెదుర్కోవలసివస్తుందనే మాత్రం వూహించినా నా జీవిత సహచరుడ్ని యెన్నుకునే చొరవ తీసుకుని వుండకపోదును. సరే జరిగిపోయిందేదో జరిగిపోయింది. మీ దృష్టిలో పాలు త్రాగే పసిపాపనైన నేను నాకుగా స్వతంత్రం తీసుకోబూనడం యెంత పొరపాటో గ్రహించేను. అందుకని మీ యిష్టప్రకారమే కానివ్వండి. ఈ పెళ్ళి జరగదు సరేనా?'' అంది నిర్లిప్తంగా. శ్రీహరి ఆనందానికవధుల్లేకపోయింది. సంతోష తరంగాలు ముప్పిరిగొని వుక్కిరిబిక్కిరి చేస్తూండగా కొన్ని క్షణాలపాటు మాటలే కరువయ్యాయి అతనికి. అన్నగారి ముఖ కవళికలని జాగ్రత్తగా పరిశీలిస్తున్న శ్రీలత విరక్తిగా నవ్వుకుంది మనస్సులో. 'వీళ్ళకందరికీ తనొక అందమైన జపాన్ రబ్బరు బొమ్మ వాళ్ళ ముచ్చట తీర్చుకుందుకి చక్కగా అలంకరిస్తారు. మనస్సుకి నొప్పి కలిగించనంత వరకు కోరికలు తీరుస్తారు. ఎదురుతిరిగినవాడు సహించక చిందులు త్రొక్కుతారు. ఓహ్ ఏమి వాత్సల్యం తనంటే? ఇంతేనన్నమాట తన విలువ యీ యింట' మూగగా రోదిస్తూంది ఆమె మనస్సు. సుబ్బలక్ష్మి, సరోజ వదనాలు కూడా వికసించేయి శ్రీహరి తిరిగి వుల్లాసంగా మారడం గమనించి. శ్రీలత తమ యిష్టానుసారంగా నడుచుకునేందుకంగీకరిస్తూ ఆ అరవ అబ్బాయిని చేసుకోనన్నందుకు సంతోషంగా వుంది ఆ ఆడవాళ్ళిద్దరికీ.

''మా 'శ్రీ' మంచిపిల్ల చూడు నేను, వదిన కొద్ది రోజులు దేశమంతా గాలించి నా చిన్నారి చెల్లెలికి తగిన వరుడ్ని గాలించి తీసుకురానిదే యీ గుమ్మం తొక్కేదిలేదు'' అని ఆనందాతిశయంతో యింకా యేమో చెప్పబోతున్న అన్నగారి మాటలని మధ్యలోనే అడ్డుకుంది శ్రీలత.

''అన్నయ్యా! సారథిని చేసుకోనంటే దానర్థం యింకెవర్నైనా చేసుకుంటాననికాదే! క్షమించండి, పెళ్ళి అనే రెండక్షరాలు యీ యింట నా గురించి వినబడకూడదు. ఒక్క ఆడపిల్ల పెండ్లికానంతమాత్రాన ప్రపంచమేమి మునిగిపోదు. నా నిర్ణయానికి తిరుగు లేదు. నేనొక

యుగోస్లేవియా రాజధాని....

రబ్బరు బొమ్మని కానన్న సత్యాన్ని గ్రహించడం మంచిది'' అంటూ దిగ్గున లేచి నిలబడింది వెళ్ళిపోవడానికుద్యుక్తురాలవుతూ.

పొంగిపొర్లే సంతోషాతిరేకంలో యిన్ని నీళ్ళు చిలకరించినట్లు చప్పగా చల్లారిపోయేడు శ్రీహరి. శ్రీలత యింతటి కఠోర నిర్ణయాన్ని తీసుకుంటుందనీ, సారథిని చేపట్టాలన్న ప్రగాఢ వాంఛలో కొట్టుకు పోతూందని వూహించలేకపోయాడు. అతని ఆలోచనలు చకచకా సాగిపోయేయి, ఈ వేడిలో శ్రీలత వెళ్ళిపోయి ఆ సారథితో 'యీ పెళ్ళి జరగదు సారీ!' అనేసిందంటే మొదటికే మోసం. ఏదోవిధంగా ఆమె సంతోషాన్ని కాంక్షించాల్సిన తాము, అవివాహితగా జీవితాంతం తమ కళ్ళెదురుగా ఆమె తిరుగాడుతూండటం వాంఛించడంలేదు. ఆమె జీవితాన్ని ఆమె చెప్పుచేతలలో వదలివేయడమే శ్రేయస్కరం. పెద్దరికం వుందికదాని ఒకరి జీవితాన్ని కట్టిపడవేసే హక్కు యెవ్వరికీ లేదు. త్రుటికాలంలో యివన్నీ ఆలోచించేడు శ్రీహరి.

''శ్రీలతా! నీ యిష్టానుసారంగానే సారథితో నీవు వివాహం చేసుకోవచ్చు. ఆ పెళ్ళి నా చేతుల మీదుగా జరగడం నాకిష్టం లేదు. కనుక రిజిష్టర్ మారేజ్ చేసుకుంటే బాగుంటుందని నా సలహా. ఎలాగూ అందుకు మీరు సిద్ధపడేవున్నారు కనుక బాధపడాల్సింది లేదు. జీవితాంతం నిన్ను అవివాహితగా కట్టి పడవేసి మేము ఆనందించబోయేందేంలేదు సరిగదా నీ సుఖాని క్షద్దుతగిలిన మేము అనుక్షణం దిగులుతో కృశించి చస్తాం. నీ పెళ్ళికి మేమందరం మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాం.

''నీ జీవితాన్ని చక్కదిద్దుకునే అవకాశాన్ని నీకే వదలివేస్తూ భవిష్యత్‌లో ఒకవేళ నీకు రాబోయే సాధకబాధకాలకి పూర్తిగా నీవే బాధ్యురాలవని గుర్తు చేస్తున్నాను. అప్పుడు మా ప్రమేయముండబోదని హెచ్చరిస్తున్నాను. ఇక ఆస్తి విషయం. నాన్నగారు సగం ఆస్తి వాటా నీకిస్తూ, మిగిలిన సగంలో అమ్మకీ, నాకు సమంగా పంచడంలో ఆయన ముందు చూపుని శంకించవలసిన పనిలేదు. అమ్మ తన ఆస్తిని తన తదనంతరం యేం చేసుకున్నా నా కిష్టమే. కనుక మన మధ్య వున్న మమతానురాగాల్ని డబ్బు ఆస్తుల పేచీతో త్రెంచుకోవడం నా అభిమతంకాదు. నీకు మమ్మల్ని సంతోషపెట్టే వుద్దేశ్యం వుంటే మారుమాటాడక నాన్నగారి మాటకి కట్టుబడి నీకు చెందిన నీ ఆస్తిని తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. అయితే యిక్కడ నాదో కోరిక. ఈ డబ్బుని యెట్టి పరిస్థితిలోను సారథిపరం చేయకు. నీ తర్వాత నీ పిల్లలకి సంక్రమించే యీ ఆస్తి మీద అతని దృష్టి పడకుండా ముందు జాగ్రత్త వహించు. నీ సారథిని కించపరుస్తున్నానని అన్యథా భావించకు. ఈ డబ్బు పాపిష్టిదే కాదు చక్కని వరంలాంటిది కూడా. దీని ద్వారానే మనుషుల నిజ ప్రవృత్తి బయటపడేది. సారథి వున్నతుడు, నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకునేవాడు, డబ్బు వ్యామోహం లేనివాడు....అయితే అంతకంటే మేము కోరుకునేదిలేదు. కనీసం యిదొక్కటైనా పాటించి అన్నగారిగా నా గౌరవాన్ని కాపాడి, నన్ను అర్థంచేసుకుంటావని భావిస్తున్నాను'' అనేసి యింకొక్క క్షణం అక్కడ నిలబడక పడకగదిలోనికెళ్ళి తలుపులు భళ్ళున వేసుకున్నాడు.

ఒంటరిగా నిలబడిన శ్రీలత యిటుపైన తన కంఠంలో ప్రాణం వున్నంతవరకూ యీ జీవిత పోరాటాన్ని ఒంటరిగా యెదుర్కోవాలని గ్రహించి అందుకు సంసిద్ధురాలయింది.

*

ఆ విధంగా ఆ యింట్లోంచి బయట కడుగువేసిన శ్రీలతకి పెళ్ళయి పోయిందని తెలిసిన రోజు వ్యాకులపాటుతో అన్యమనస్కంగా గడిపాడు శ్రీహరి. మరో మూడేళ్ళకి యిద్దరు ఆడపిల్లల తల్లిగా ఆ వూరునుండే బదిలీ చేయించుకుని భర్తతో మద్రాసు వెళ్ళిపోయిందని తెలిసి గుండె రాయి చేసుకున్నాడు. తన చిన్నారి పాపలతో వెళ్ళే ముందయినా యీ అన్నగారినీ తల్లినీ చూసేందుకు వస్తుందేమోనని తహతహలాడిపోయాడు. ఆత్మాభిమానంలో తనకి తీసిపోని చెల్లెల్ని తల్చుకుని కుమిలి కుమిలి యేడ్చేడు ఆ రాత్రి. సరోజ, సుబ్బలక్ష్మిలు కూడా శ్రీలత పేరు వుచ్చరించేందుకే భయపడి నోరు నొక్కుకున్నారు. ఈ పది సంవత్సరాల కాల వ్యవధిలో శ్రీలత సంసారంలో చెలరేగిన కలతలేమిటో, విడాకులు తీసుకోవలసిన పరిస్థితులెలా ఆమెకి దాపురించేయో వివరాలు తనకింకేమి తెలియవనేకంటే తెలుసుకునే ప్రయత్నం తను చేయలేదనడం సబబు. పార్థసారథితో తెగతెంపులు చేసుకున్నట్టు, పిల్లల్ని వదలి అతను తన తల్లిదండ్రులను చేరుకున్నట్టు, త్వరలో వాళ్ళ బంధువుల అమ్మాయితో సారథికి పెండ్లి కానున్నట్లు ఒక కార్డుముక్క వ్రాసి పడేసింది శ్రీలత అన్నగారికి.

అది చదివిన శ్రీహరి మనస్సెందుకో పైశాచిక నృత్యం చేసింది. తన అంచనా తప్పనందుకు విజయగర్వంతో ఛాతీ వుప్పొంగిపోయింది తగిన శాస్తి జరిగింది. ఇద్దరు ఆడపిల్లలతో యీ ప్రపంచంలో ఒంటరి ఆడది ఎంత చదువున్నా, ఆస్తివున్నా నెగ్గుకురావడం కష్టం కనుక ఏదో ఒకనాడు 'అన్నయ్యా! క్షమించు'' అంటూ తన కాళ్ళ మీద పడకపోదు' అని మురిసిపోయేడు. అయితే 'విడాకులు తీసుకున్నా' నంటూ ఒక్కముక్క అందీపొందక వ్రాసిపడేస్తే అక్కడకి తనే అభిమానం చంపుకుని ''చెల్లమ్మా! ఇంక యింటికి వచ్చేయి తల్లీ!'' అని బ్రతిమాలుతాడనుకుంది కాబోసు. 'తనే స్వయంగా రానీయ్' అనుకున్నాడు.

''శ్రీలతని పిల్చుకురండి. పాపం....ఆడపిల్లలతో యేమవస్థలు పడుతోందో....మనిషికి పట్టు - విడుపు వుండకపోతే జీవితాన్నెదుర్కోవడం కష్టమండీ! తను ఆడపిల్ల. అభిమానంతో రాలేకపోతూంటే మీరెళ్ళి పిల్చుకువస్తే మీకు తరిగిపోయిందేముందిట. అత్తగారి ముఖం చూసైనా మీ పాషాణ హృదయం కరగడం లేదా?'' అని అభ్యర్థిస్తున్న భార్యని పెడచెవిని పెట్టేడు. తల్లిచాటుగా కళ్ళొత్తుకోవడం కంటబడినా చలించలేదు. అప్పుడే సంవత్సరం దాటిపోయింది. శ్రీలత తనాశించినట్లు రాలేదు సరిగదా మళ్ళీ వుత్తరమైనా రాయలేదు. ఈ మధ్యనే శ్రీహరి మనస్సు మెత్తబడసాగింది. చెల్లెలిని చూడాలన్న ఆతృత యింట్లో

గాంధీ - ఇర్విన్ ఒప్పందం జరిగింది....

సరోజ నిష్ఠూరాలు పెరిగిపోవడంతో యెవరో ఒకరు దిగిరాక తప్పదన్న రాజీ ధోరణి స్థిరపడి తనేదిగి రావాలనీ, చెల్లెలిని తీసుకువచ్చేయాలనీ యీనాటివరకూ చూడని మేనకోడళ్ళని చూడాలన్న తహతహతో వువ్విళ్ళూరుతూ పనుల ఒత్తిడివల్ల ప్రయాణం వెనుకపడుతున్నందుకు చిరాకు పడుతున్న సమయంలో మరో పిడుగులాంటి వార్త పందించింది ఎవరో 'డాక్టర్ కృష్ణమోహన్‌ని వివాహం చేసుకున్నా'నంటూ. 'అతగాడు పార్థసారధి....ఇతను కృష్ణమోహన్....భేష్! దీనికందరూ శ్రీకృష్ణపరమాత్ములే దొరుకుతారులాగుంది" అనుకున్నాడు.

'అసలు శ్రీలత పీడి ప్రేమలో పడే వాడ్ని పదిలేసిందేమో' అనుకున్నాడు కచ్చగా. 'ఇంకేం....యింకో మగధీరుడు కథానాయకుడిలా ప్రవేశించి ఈవిడగారిని వుద్ధరించేడుగా! ఇంక అన్న, తల్లీ, వదిన యీ బంధుత్వాలు ఆవిడగారికెందుకు?' అని మండిపోయాడు. 'పాపం వెర్రి సరోజ. ఆడపడుచు కష్టాల సాగరంలో మునిగితేలుతోందని తల్లడిల్లిపోతోంది. ఈ వార్త వింటే యేమంటుందో?' అనుకున్నాడు శ్రీహరి. ఆ వుత్తరాన్ని చూపించాలనే నిర్ధారించుకుని డ్రెసింగ్ టేబిల్ మీద కనిపించేటట్లుగా దాన్నుంచి తను ముసుగు తన్ని పడుకున్నాడు.

*

ఇల్లంతా హడావిడిగా వుంది. వంటవాళ్ళు వండే ఘుమఘుమ వంటకాలతో ఆ పరిసర ప్రాంతమంతా జిహ్వ లేచొచ్చేటట్లుంది. షామియానాలో లైట్లని అమరుస్తూ పనివాళ్ళు హడావిడిపడిపోతున్నారు. డాక్టర్ కృష్ణమోహన్‌కి మనస్సెంతో వుల్లాసంగా వుంది, పదిహేనేళ్ళ మనోజ్, పదమూడేళ్ళ రవీంద్ర సంతోషంగా యిల్లంతా కలియితిరుగుతూ, ఉమ, రమలని కూడా తిప్పుకుంటూ వుత్సాహంగా వున్నారు. మధ్య మధ్య "మమ్మీ త్వరగా రెడీ అవు డాడీ సూట్ వేసేసుకున్నారు అప్పుడే. నీవింకా యిలాగే కూర్చున్నావేం?" అంటున్న మనోజ్‌ని చిరునవ్వుతో చూస్తూ "అలాగే మనోజ్. నా తయారెంతసేపు? ఓన్లీ టెన్ మినిట్స్. మంజుల వచ్చిందా?" అని అడిగింది శ్రీలత.

"అక్కకోసం యిలా కూర్చుండిపోయావా? ఏదో క్షణాన తను వచ్చేస్తుందిగానీ నీవు చప్పున తయారుకా మళ్ళీ అందరూ రావడం ప్రారంభిస్తారు" అన్నాడు మనోజ్ పెద్ద ఆరిందాలా. రవీంద్ర కొత్త తల్లిని కళ్ళింత చేసుకుని సంతోషంగా చూస్తున్నాడు. ఆ యింట గృహిణి కళకళలాడుతూ తిరిగి చాలా సంవత్సరాలే అయిందేమో ఆ చిన్నారి హృదయాలకి తమని లాలించి ఆదరించే అమ్మ వచ్చేసిందన్న సంతోషం అవధుల్లేకపోతోంది. అరుణ అనారోగ్యంతో యేడాది క్రితమే పోయినా, అంతకుముందు కూడా పిల్లల్నింత శ్రద్ధగా పట్టించుకోలేకపోయేది. కారణం ఆమె కూడా డాక్టరే కావడం, వుద్యోగ ధర్మంలో యెప్పుడూ క్షణం తీరికలేక పిల్లలని 'ఆయా'కి అప్పగించేసింది. అ తరువాత అనారోగ్యంతో బాధపడుతూ యీ లోకాన్నే వదిలివెళ్ళిపోయింది. మొదట్నుంచీ తల్లి ప్రేమకోసం డాక్టర్ కృష్ణమోహన్ పిల్లలు ముగ్గురూ ముఖం వాచిపోయేరు. తమ ఆప్యాయతామరాగాలు కురిపిస్తూ కబుర్లు చెప్పే 'ఆంటీ' అంటే వారికెంతో యిష్టమేర్పడిపోయింది. వారికి ఉమ, రమలంటే కూడా యెంతో అభిమానం.

వృత్తి ధర్మంగా యిద్దరూ తరచూ కలుసుకుంటూ వుండటం, పిల్లలు పిక్నిక్‌లు ఏర్పాటు చేసి శ్రీలత, ఉమ, రమలని బలవంతంగా రమ్మనడంతో ఆ యిద్దరి కుటుంబాల మధ్య విడదీయరాని బంధమేదో ముడిపడింది. పెద్దపిల్ల మంజుల తండ్రినీ, ఆంటీ శ్రీలతనీ నిశితంగా గమనించసాగింది. వారిద్దరూ ఒకరినొకరు చూసుకుని కబుర్లలో నవ్వుకుంటున్నా, వృత్తిరీత్యా డిస్కషన్స్ తీవ్రంగా జరిపినా మంజుల శ్రద్ధగా గమనిస్తూ యేదో వూహలలోనికి వెళ్ళిపోయేది. భగవాన్! ఈవిడని యీ యింట శాశ్వతంగా ఎందుకు వుంచేసుకోకూడదూ తాము! నాన్నగారి ముఖం యెంత తేటగా వుంటుంది ఆమెతో మాట్లాడుతూంటే. తామందరూ యెంత వుల్లాసంగా వుంటున్నారు ఆవిడ పరిచయమయిన నాటినుండీ. ఆవిడ భర్తని వదిలేసినంత మాత్రాన మళ్ళీ పెళ్ళెందుకు చేసుకోకూడదు? ఆ రోగ్ సారథి చేసుకోలేదూ! ఆంటీని ఎంతెంత కష్టాలు పెట్టిందీ ఎవరికి తెలియనిది? తను రేపు పెండ్లి చేసుకుని వెళ్ళిపోతూ తండ్రి గురించి పట్టించుకునేదెవరు? తల్లి పోయిన దుఃఖంలో రాత్రి మూడు గంటలవరకూ యేదో పుస్తకం చదువుతూ, మరీ బాధగా అనిపించిననాడు డ్రింక్స్ తీసుకుని నాన్నగారెంత ఆవేదన చెందేరోకదా! శ్రీలత ఆంటీ దగ్గరుంటే నాన్నగారికి పూర్వపు వుత్సాహం పురకలు వేస్తోంది. కళ్ళల్లో కాంతి తళుక్కున మెరుస్తోంది. ఆవిడ సమక్షంలో చిన్నపిల్లవాడిలా సరదాగా గడిపే తండ్రి ఆమె పిల్లలని తీసుకుని వెళ్ళిన మరుక్షణం ఏదో ఆలోచిస్తూ గంభీరంగా మారిపోతున్నాడు. అందుకే యీ యిల్లు కళకళలాడాలంటే, తమ మనస్సుల్లో ఆనందపు వీచికలు కదలాడాలంటే శ్రీలత ఆంటీ శాశ్వతంగా 'మమ్మీ' రూపంలో యిక్కడకి వచ్చేయాలి. ఉమ, రమల కళ్ళల్లో దిగులు తాము పోగొట్టాలి. ఆ పిల్లలు 'డాడీ'ని కుతూహలంగా వుత్సాహంగా గమనించడం తను చూస్తూనే వుంది. వాళ్ళకి తండ్రి కావాలి. తమకు తల్లి కావాలి. అంతే ఆ నిర్ణయం బలపడిన వెంటనే కార్యరూపంలోనే తెచ్చేసింది మంజుల. మనస్సులో డాక్టర్ కృష్ణమోహన్ కోరిక కూడా అదే కనుక వూహించని విధంగా తన కూతురే తామిద్దరినీ నిలబెట్టి ప్రపోజ్ చేయడంతో ఆనందంతో వుక్కిరిబిక్కిరి అయిపోయేడు. మిగిలిన నలుగురు పిల్లలు మంజులని సపోర్ట్ చేస్తూ "ఎస్ ఆంటీ మమ్మీగా వచ్చేయ్ అని మనోజ్.... రవీంద్ర, 'మమ్మీ....ఊ అను. అంకుల్ ఎంతో మంచివారు. మాకు డాడీ కావాలి. ఆ డాడీ అంకులే కావాలి' అని ఉమ, రమ ఆతృతగా ప్రాధేయపడటంతో, తనకీ కృష్ణమోహన్ మీద ఆసక్తి.... శ్రద్ధ కలగడంతో మౌనంగా తలెత్తి డాక్టర్ కృష్ణమోహన్ కేసి చూసింది. అతని చూపులలో ఆదుర్దా....ఆతృత కొట్టొచ్చినట్టు కనిపిస్తూంటే పిల్లలు అయిదుగురూ ప్రాణాలు వుగ్గబట్టుకుని వూపిరి పీల్చడం మరచినట్టు తననే గమనిస్తూంటే మెల్లగా చేయి జాపి కృష్ణమోహన్‌కి అందించింది. వెంటనే అతను కన్నులు మిరుమిట్లు

అలీన రాజ్యాల ఆరవ సమావేశం జరిగింది....

## రచయిత్రి పరిచయం



శ్రీమతి సత్యవతి - భర్త ఉద్యోగరీత్యా ప్రస్తుతం హైదరాబాదులో వుంటున్నారు.

గత సంవత్సరం 'వనిత' నిర్వహించిన పెద్ద కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించబడిన 'వారధి' కథారచయిత్రి - శ్రీమతి అయ్యగారి వెంకట సత్యవతి, 'వనిత'లో ఆమె రచించిన కథలు, వ్యాసాలు ద్వారా పాఠకులకు పరిచితురాలే. కుటుంబ జీవనానికి, సామాజిక సమస్యలకు సంబంధించిన ఇతివృత్తాలు చేపట్టి రచనలు చేయడం పట్ల అభిలాష చూపే

గొలిపే కాంతితో ''థాంక్యూ డియర్ థాంక్యూ'' అంటూ చేతిని వూపేశాడు. ఆ రోజు పిల్లలందరికీ పండుగే తను డాక్టర్ కృష్ణమోహన్‌ని రిజిష్టర్ మారేజ్ చేసుకునేవరకూ విడిగా వుందామన్న ప్రతిపాదనని అటు మంజుల, మనోజ్, రవీంద్ర పడనీలేదు. ఇటు ఉమ, రమలు ఒప్పుకోలేదు. ఆనాటినుండీ మిసెస్ కృష్ణమోహన్‌గా మారిపోయింది.

భుజాల మీద బలమైన చేతులు పడటంతో వులిక్కిపడిన శ్రీలత ఎదురుగా గ్రేకలర్ సూట్‌లో చిరునవ్వులు చిందిస్తూ తమకంగా తననే పట్టిపట్టి చూస్తున్న కృష్ణమోహన్—

''ఏం డియర్ యింత నిరుత్సాహంగా కూర్చుండిపోయావు? వీడ్నెందుకు కట్టుకున్నానా అని బాధపడుతున్నావా?'' అన్నాడు కొంటెగా.

వెంటనే అతని నోరు మూసేసింది శ్రీలత. ''పొరపాటున కూడా ఆ అభిప్రాయం మనకుండ కూడదు మోహన్. మిమ్మల్ని పొందినందుకు, రత్నాల్లాంటి బిడ్డలు అయిదుగురు లభించినందుకు నా మనస్సు వుప్పొంగిపోతోంది. నా బాధంతా 'యిప్పటికైనా మా అన్నయ్యకి నామీద దయకలగలేదే?' అనే దీనికంతటికీ కారకురాలయిన మంజుల స్నేహితురాలి పెళ్ళంటూ మొన్న వెళ్ళిన మనిషి యింకా రాలేదని కూడా దిగులుగా వుంది'' అంది బాధగా. ఆర్తిగా భార్యని గుండెల కదుముకుంటూ—

''లతా! నీకి క్షణంనుండీ అన్నీ నేనే. నీ భర్తగా, తండ్రిగా, కొడుకుగా, అన్నగా అన్ని రూపాలనూ నాలోనే చూడు. నీవు బాధపడుతున్నట్టు యేమాత్రం పసిగట్టినా నా హృదయం తల్లడిల్లిపోతుందని గ్రహించుకో. నీకు యింకొకరి దయాదాక్షిణ్యాలు అవసరంలేదు. సదా చిరునవ్వుతో నీవు ఆనందంగా వుంటూ మమ్మల్ని ఆనందింపజేస్తూ యీ యింట నవ్వులు కురిపించు'' అన్నాడు ఆవేశంగా. చటుక్కున భార్యని వదిలివేసి ''లే మరి బాధపడటం మాని చక్కగా ముస్తాబయి యీ కళ్ళకి విందులు చేయించు. అందరూ వచ్చే వేళవుతోంది'' అన్నాడు లాలనగా. ఇంతలో బయట కారు హారన్ అదే పనిగా మ్రోగుతూండటంతో మనోజ్, రవీంద్ర, ఉమ, రమ పరుగు పరుగున బయటికి కారు దగ్గరకి వెళ్ళారు. ఆ వచ్చినది మంజుల అనీ కారు హారన్ వాయించడాని బట్టి గ్రహించిన శ్రీలత వుత్సాహంగా భర్త చేయి నందుకుంటూ ఆతనితోబాటుగా హాల్లోకి వచ్చినదల్లా శిలాప్రతిమలా నిలబడిపోయింది. మంజుల చిరునవ్వు నవ్వుతూ—

''అక్కడే ఆగిపోయావేం మమ్మీ! ఎవర్ని తీసుకొచ్చేనో చూడు. మామయ్య, అత్తయ్య, అమ్మమ్మ, మురళి, సుందరి. ఏమిటలా బొమ్మలా నిలబడిపోయావు'' అని కుదిపేసరికి తెప్పరిల్లి శ్రీహరి కళ్ళల్లోకి నిశితంగా చూసింది శ్రీలత.

ఇన్ని సంవత్సరాల తరువాత చెల్లెల్ని తన కంటికింపుగా హుందాగా నిలబడిన వ్యక్తి ప్రక్కన నిలబడగా చూసి ఆనందోద్రేకం కట్టలు తెగి ప్రవహించగా ''అమ్మా....శ్రీ!'' అని డగ్గుత్తికతో పిలుస్తూ చేయి జాచాడు శ్రీహరి.

''అన్నయ్యా!'' అంటూ ఒక్క పరుగున శ్రీహరి చేతులలో వాలిపోయి వెక్కివెక్కి యేడ్చేసింది శ్రీలత. ఆ దృశ్యం చూస్తున్న సరోజ, సుబ్బలక్ష్మి మంజుల కళ్ళు చెమ్మగిల్లాయి.

మంజుల స్నేహితురాలి పెళ్ళికంటూ చెప్పి శ్రీహరి అన్నయ్య యింటికి వెళ్ళిందనీ వాళ్ళనందరినీ ఒప్పించి లాక్కువచ్చిందనీ గ్రహించిన శ్రీలత మంజులని దగ్గరకు తీసుకుని ముద్దుల వర్షం కురిపించింది.

''మంజూ! నీకింత పెద్ద మనస్సు యెలా వచ్చింది?'' అంటూ.

''మమ్మీ! నీవు సంతోషంగా వుండాలంటే వున్న ఆ ఒక్క కొరతా మామయ్యవాళ్ళు యిక్కడకి రావడం ద్వారా తీరడం. నిన్ను చూసిన తరువాత వాళ్ళే నీకోసం తపించిపోతారని గ్రహించి లాక్కువచ్చేసేను'' అంది చిరునవ్వుతూ.

పిల్ల పెళ్ళి వేడుక యీ విధంగానైనా చూస్తూ అల్లుడ్ని చూడగలిగేనన్ని పరమానందభరితురాలైన సుబ్బలక్ష్మి అత్తగారు, భర్త మాదిరి తను దురదృష్టవంతురాలు కాదని సంతృప్తిగా వూపిరి పీల్చుకుంది.

''మంజుల వుత్త మేనకోడలేకాదు మన కుటుంబాలని కలిపిన వారధి.'' అంటున్న శ్రీహరి మాటలకు అందరూ మనసారా నవ్వేరు.

—సమాప్తం—

డైనమైట్ కనుగొన్నది?

ఆల్ఫ్రెడ్ నోబెల్ (స్వీడన్) 1867లో